తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

స్టేట్ రౌండప్
STATE ROUNDUP

ప్రజాజ్యోతి తెలంగాణ | శనివారం 20-04-2024 | పేజీల్-12

# పాలిటెక్నిక్ కాలేజీల్లో లెక్చరర్ పోస్టుల ఫలితాలు విడుదల

హైదరాబాద్,ఏప్రిల్19: పాలిటెక్నిక్ కాలేజీల్లో లెక్చరర్ పోస్టుల ఫలితాలను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించింది. జనరల్ ర్యాంకింగ్ లిస్టను వెబ్ సైట్‌లో సర్వీస్ కమిషన్ పెట్టింది.సర్టిఫికేట్ వెరిఫికేషన్‌కు ఎంపికైన అభ్యర్థుల జాబితాను తరవాత వెబ్ సైట్‌లో సర్వీస్ కమిషన్ పెట్టనుంది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పాలిటెక్నిక్ కాలేజీల్లో 247 లెక్చరర్ పోస్టులకు, సాంకేతిక, ఇంటర్ విద్యలో 128 ఫిజికల్ డైరెక్టర్ పోస్టులకు ఆఫ్‌లైన్‌లో ఓఎంఆర్ విధానంలో పరీక్ష నిర్వహించిన సంగతి తెలిసిందే.

మిగతా 2లో..

# ఎన్నికల ప్రచారంకోసం కేసీఆర్ బస్సుయాత్ర

## 22నుంచి మే 10వరకు రాష్ట్రంలో ప్రచారం
## ఈసీకి నివేదించిన బిఆర్ఎస్ ప్రతినిధి

హైదరాబాద్,ఏప్రిల్19:
లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ అధినేత, కె.చంద్రశేఖర్‌రావు ఈనెల 22 నుంచి మే 10 వరకు రాష్ట్రవ్యాప్తంగా బస్సు యాత్ర నిర్వహించనున్నారు. కెసిఆర్ బస్సు యాత్రకు అనుమతి కోసం బిఆర్ఎస్ అధికార ప్రతినిధి కేతిరెడ్డి వాసుదేవ రెడ్డి శుక్రవారం రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్‌ను కలిశారు. ఈ మేరకు బస్సు యాత్ర వివరాలను వికాస్ రాజ్‌కు వాసుదేవా రెడ్డి అందజేశారు. కెసిఆర్ యాత్రకు తగిన భద్రత కల్పించాలని సిఇఒను కోరారు. యాత్రకు పోలీసుల



సహకారం అందించేలా చూడాలని కోరారు. సమస్యాత్మక ప్రాంతాల్లో అవసరమైతే కేంద్ర బలగాలను మోహరించి ఎన్నికలు పారదర్శకంగా ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని వికాస్ రాజ్‌ను కోరినట్లు వాసుదేవరెడ్డి తెలిపారు. ఎన్నికలు పారదర్శకంగా, ప్రశాంతంగా జరిగేలా చూడాలని వాసుదేవా రెడ్డి సిఇఒను కోరారు. బస్సు యాత్ర ద్వారా ప్రజలకు కెసిఆర్ భరోసా కల్పిస్తారన్నారు. పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు ఇబ్బంది పడుతున్నారని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేక పోయిందని వాసుదేవరెడ్డి ఆరోపించారు. కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాల వైఫల్యాలే ప్రధాన అస్త్రాలుగా బిఆర్ఎస్ లోక్‌సభ ఎన్నికల ప్రచారం చేపట్టనుంది. ఇదే సమయంలో పదేళ్ల బిఆర్ఎస్ హయాంలో రాష్ట్రంలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల లబ్దిని వివరించేందుకు సిద్ధమైంది. రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని పదేళ్ల తమ పాలనలో తీసుకున్న చర్యలను వివరిస్తూ, ప్రజల్లోకి వెళ్లేలా ప్రచార కార్యక్రమాలను బిఆర్ఎస్ సిద్ధం చేస్తోంది.



# నిప్పుల కొలిమిలా తెలంగాణ

## మండుటెండలతో జనం బెంబేలు
## అక్కడక్కడా జల్లులు కురిసినా తగ్గని వేడిమి

హైదరాబాద్,ఏప్రిల్19:
తెలంగాణలో భానుడు ఉగ్రరూపం దాలుస్తున్నాడు. ఉదయం 8 గంటల నుంచే వేడి ఎక్కువవుతోంది. అక్కడక్కడా జల్లులు పడ్డా, అకాల వర్షాలతో తాత్కాలిక ఉపశమనం కలిగినా ఎండవేడిమి మాత్రం తగ్గడం లేదు. కొన్నిచోట్ల మబ్బులు పట్టినా వేడిమి తగ్గడం లేదు. రాష్ట్రంలో వడదెబ్బకు గురై పలువురు మృత్యువాత పడ్డారు. రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం రామారావుపల్లిలో మట్కం గంగారాం (42), కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం మొలంగూర్ లో పూదరి కనకయ్య (70), కుమురం భీం జిల్లా కౌటాల మండలం జనగాంలో వేలాది మధుకర్ (24), జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండల కేంద్రంలో కావలి వెంకటమ్మ (60), ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం దస్నాపూర్ పంచాయతీ దస్నాపూర్ గూడలో కరాడే విష్ణు (45) వడదెబ్బకు గురై ప్రాణాలు కోల్పోయారు. అలాగే, మహబూబ్ నగర్ జిల్లా కోయిల్ కొండ మండలం

మిగతా 2లో..

# ఎవరు ఎవరితో టచ్‌లో ఉన్నారో తేలుతుంది

- ఓపిక పడితే అన్నీ బయటకు వస్తాయి
- కాంగ్రెస్‌లో అంతా తోపులే.. ఏమీ చేయలేరని వ్యాఖ్య
- బిజెపి గ్రాఫ్ పడిపోవడంతో మోడీకి నిద్ర పట్టడం లేదు
- కెసిఆర్ వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించిన జగ్గారెడ్డి

హైదరాబాద్,ఏప్రిల్19: కెసిఆర్ బయటకు వస్తే మా అస్త్రాలు మేం బయటికి తీస్తామని కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి అన్నారు. కెసిఆర్ ఏం చేసినా ఈ ప్రభుత్వానికి ఏమీ కాదన్నారు. బిఆర్ఎస్ లో ముగ్గురు, బజెపిలో ఇద్దరు మాత్రమే లీడర్లని జగ్గారెడ్డి స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీలో లీడర్లకు కొదవ లేదన్నారు. కేసీఆర్ కామెంట్లపై జగ్గారెడ్డి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. శుక్రవారం నాడు గాంధీ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... కేసీఆర్ బయటకు వస్తే తమ అస్త్రాలు తాము బయటకి తీస్తామన్నారు. రేవంత్ రెడ్డి తోపు, భట్టి విక్రమార్క ఇంకో రకం తోపు, ఉత్తమ్ బ్రిలియంట్, కోమటిరెడ్డి బ్రదర్స్ ఇద్దరూ తోపే.. పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రేణుక చౌదరి, జీవన్ రెడ్డి, వీహెచ్ తోపులు... పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు తోపులేనని అన్నారు. కాంగ్రెస్‌లో అందరూ తోపులేనని చెప్పారు. కేసీఆర్ ఏం చేసినా తమకు ఏం కాదన్నారు. బీఆర్ఎస్‌లో ముగ్గురు, బీజేపీలో ఇద్దరు మాత్రమే లీడర్లని చెప్పారు. కాంగ్రెస్‌లో లీడర్లకు కొదవ లేదన్నారు. తాము పాండవులమని.. విజయం తమవైపే ఉంటుందని చెప్పారు.బిజెపి గ్రాఫ్ పడిపోవడంతో ప్రధాని మోడీ, అమిత్ షాకు నిద్ర పట్టడంలేదన్నారు.



మిగతా 2లో..

# భువనగిరి బాలుడి మృతిపై కేంద్రం సీరియస్

## నివేదిక ఇవ్వాలని ఎస్సీ కమిషన్ ఆదేశం

యాదాద్రిభువనగిరి,ఏప్రిల్19:
భువనగిరి ఫుడ్ పాయిజన్ ఘటనపై కేంద్రం సీరియస్ అయింది. ఘటనపై విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని నేషనల్ కమిషన్ ఫర్ షెడ్యూల్ క్యాస్ట్ బృందాన్ని ఆదేశించింది. ఏప్రిల్ 22న భువనగిరి సాంఘిక సంక్షేమ గురుకులానికి ఔఅ÷ూఅ బృందం సభ్యులు వెళ్లనున్నారు. ఫుడ్ పాయిజన్ పై కేంద్రానికి ఔఅ÷ూఅ బృందం నివేదిక ఇవ్వనుంది. ఈ నెల 12 న భువనగిరి సోషల్ వెల్ఫేర్ స్కూల్లో ఫుడ్ పాయిజన్ ఘటనలో 9 మంది స్టూడెంట్లు అస్వస్థతకు గురయ్యారు. హాస్టల్‌లో ఉంటున్న స్టూడెంట్లు రాత్రి భోజనంలో మజ్జిగతో పాటు కిచిడీ తిన్నారు. ఫుడ్ పాయిజన్ కావడంతో 26 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ట్రీట్ మెంట్ తీసుకుంటూ ఏప్రిల్ 16న ప్రశాంత్ అనే 6వ తరగతి విద్యార్థి మృతిచెందాడు. ప్రస్తుతం మిగిలిన విద్యార్థులకు చికిత్స కొనసాగుతోంది. ఆరో తరగతి చదువుతున్న

మిగతా 2లో..

# పాలిటెక్నిక్ కాలేజీల్లో లెక్చరర్ పోస్టుల ఫలితాలు విడుదల

మొదటిపేజీ తరువాయి..

ఐతే ప్రశ్నపత్రాల లీకేజీ అనంతరం సాధ్యమైనన్ని పరీక్షలను కంప్యూటర్ ఆధారిత (సీబీఆర్‌టీ) విధానంలో నిర్వహించాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో పాలిటెక్నిక్ లెక్చరర్ పోస్టులకు కూడా సీబీఆర్‌టీ విధానంలో పరీక్షలు నిర్వహించింది. ఆ పరీక్షల ఫలితాలను శుక్రవారం సర్వీస్ కమిషన్ విడుదల చేసింది

# భువనగిరి బాలుడి మృతిపై కేంద్రం సీరియస్

మొదటిపేజీ తరువాయి..

మరో విద్యార్థి కృష్ణ పరిస్థితి సీరియస్‌గా ఉండడంతో హైదరాబాద్‌కు చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటన నేషనల్ కమిషన్ ఫర్ షెడ్యూల్ క్యాస్ట్ బృందం కేంద్రానికి నివేదిక ఇవ్వనుంది.

## ఎవరు ఎవరితో టచ్‌లో ఉన్నారో
# తేలుతుంది

మొదటిపేజీ తరువాయి..

బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ తమతో 20 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు టచ్ లో ఉన్నారని చేసిన వ్యాఖ్యలపై జగ్గారెడ్డి తీవ్రంగా స్పందించారు. కెసిఆర్ మాటలకు ఆగస్టులో సమాధానం చెప్తామని వెల్లడించారు. ఎవరి ఎమ్మెల్యేలు ఎవరితో టచ్ లో ఉన్నారో త్వరలో తెలుస్తోందన్నారు. బీజేపీ నేతలు తాము దేశభక్తులమంటూ డబ్బా కొట్టుకుంటున్నారని ఎద్దేవా చేశారు. అసలైన



దేశభక్తులు రాహుల్ గాంధీ కుటుంబమేనని చెప్పారు. రాహుల్ గాంధీకి డబ్బా కొట్టుకోవాల్సిన అవసరం లేదన్నారు. డూప్లికేట్ బీజేపీ నేతలు డబ్బా కొట్టుకుంటున్నారని విమర్శించారు. బీజేపీ నేతలు గ్రాఫిక్స్ హీరోలని సెటైర్లు గుప్పించారు. ఇప్పుడు వస్తున్న సినిమాల్లో పస లేదని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వంపై ఏఐసీసీకి పూర్తి నమ్మకం ఉందని తెలిపారు. కేసీఆర్ ఏం మాట్లాడినా తమ వ్యూహం తమకు ఉందన్నారు. తాము చాలా అలెర్ట్‌గా ఉన్నామన్నారు. కేసీఆర్ మైండ్ గేమ్ ఆడుతున్నాడని.. ఆయన మాటలని ప్రజలు సీరియస్ గా తీసుకోవడం లేదని చెప్పారు. తమకు ఎప్పటికప్పుడు సమాచారం వస్తుందన్నారు.్గ ÷ళివంత్ రెడ్డి అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారని చెప్పారు. కేసీఆర్ మాటలకు ఆగస్టులో సమాధానం చెబుతామని మందలించారు. తమ ఎమ్మెల్యేలు కేసీఆర్‌కి టచ్‌లో ఉన్నారా? బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌తో టచ్‌లో ఉన్నారా అనేది ఎంపీ ఎన్నికలు అయ్యాక తెలుస్తుందన్నారు. ప్రభుత్వం కూలిపోతుందని కేసీఆర్ ఏ ఆలోచనతో అన్నారో ఆయనకే తెలియాలన్నారు. కేసీఆర్ ఏం చేసినా దాన్ని ఎలా తిప్పికొట్టాలో తమకు తెలుసునని జగ్గారెడ్డి అన్నారు.

## నిప్పుల కొలిమిలా
# తెలంగాణ

మొదటిపేజీ తరువాయి..

నల్లవెల్లి గ్రామానికి చెందిన కావలి నీలకంఠం (32) పిడుగుపాటుతో మృతి చెందారు. అన్ని జిల్లాల్లో 41 నుంచి 44 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నెల 21న గద్వాల, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, నారాయణపేట, వనపర్తి జిల్లాల్లో.. ఈ నెల 22న ఈ జిల్లాలతో పాటు హైదరాబాద్, కామారెడ్డి, వికారాబాద్, రంగారెడ్డి, సిరిసిల్ల, పెద్దపల్లి, నిజామాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, కరీంనగర్, జగిత్యాల జిల్లాల్లో 40 డిగ్రీల లోపు ఉష్ణోగ్రత నమోదయ్యే అవకాశం ఉందని ఎల్లో అలర్ట్ జారీ చేసింది. 20, 21 తేదీల్లో పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని పేర్కొంది. అటు, ఏపీలోనూ వడగాల్పులు తీవ్ర రూపం దాలుస్తున్నాయి. సాధారణం కంటే 3 – 6 డిగ్రీల అధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. రానున్న 2 రోజుల్లో ఉష్ణోగ్రతలు, వడగాల్పులు మరింత తీవ్రం కానున్నాయి. అదే సమయంలో ద్రోణి ప్రభావంతో కొన్ని చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తున్నాయి. గురువారం అత్యధికంగా అల్లూరి జిల్లా ఎర్రంపేట, పార్వతీపురం మన్యం జిల్లా కొమరాడల్లో 45.8 డిగ్రీల ఉష్ణోగ్రత రికా÷–డంల్గ÷ంది. శుక్రవారం 91 మండలాల్లో తీవ్ర వడగాల్పులు, 245 మండలాల్లో వడగాల్పులు వీయనున్నాయి. శనివారం 29 మండలాల్లో తీవ్ర వడగాల్పులు, 215 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశాలున్నాయని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది. ఇకపోతే 6 జిల్లాల్లో రికార్డు స్థాయిలో 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అత్యధికంగా నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండలం, మంచిర్యాల జిల్లా హాజిపూర్ మండలాల్లో 45.2 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఏప్రిల్ నెలకు సంబంధించి గత పదేళ్లలో ఇదే అధిక ఉష్ణోగ్రత కావడం గమనార్హం. నల్గొండ, ఆదిలాబాద్ జిల్లాలను మినహాయిస్తే మిగిలిన జిల్లాల్లో ఏప్రిల్ నెలలో 45 డిగ్రీల ఉష్ణోగ్రతలు తాకడం కూడా ఇదే మొదటిసారి. అటు, 5 జిల్లాల్లో 44.9 డిగ్రీలు, 4 జిల్లాల్లో 44.8 డిగ్రీలు నమోదయ్యాయి. సగటున 2 నుంచి 4 డిగ్రీల సెల్సియస్ మేర అధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్న దృష్ట్యా ప్రజలు అల్లాడుతున్నారు. ఇప్పుడే ఇలా ఉంటే మేలో పరిస్థితి ఏంటనే ఆందోళన వ్యక్తం అవుతోంది. గురువారం 6 జిల్లాల్లోని 17 మండలాల్లో వడగాలులు వీచాయి. సూర్యాపేట జిల్లా మఠంపల్లి, పాలకేడు, నూతన్ కల్, మునగాల, నల్గొండ జిల్లా అనుముల హాలియా, నాంపల్లి, తిరుమలగిరి (సాగర్), భద్రాద్రి జిల్లా సుజాతనగర్, కొత్తగూడెం, చండ్రుగొండ, వరంగల్ లోని ఖిల్లా వరంగల్, దూగొండి, చెన్నారావుపేట, సిద్ధిపేట జిల్లాలోని ధూల్ మిట్ట, సిద్ధిపేట పట్టణం, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని చేర్యాల, రేగొండ మండలాల్లో వడగాలులు వీచాయి. వడగాలులు, అధిక ఉష్ణోగ్రతల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. వృద్ధులు, చిన్నారులు అవసరమైతేనే బయటకు రావాలని రాష్ట్ర విపత్తు నిర్వహణ విభాగం హెచ్చరించింది. వడదెబ్బకు గురి కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించింది. ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకూ అత్యవసరం అయితేనే బయటకు రావాలని తెలిపింది.

# నన్ను గెలిపించండి..

## సికింద్రాబాద్ ఎంపీగా మీ నమ్మకాన్ని నిలబెడుతాను
## కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్,ఏప్రిల్19:** నన్ను గెలిపించండి.. సికింద్రాబాద్ ఎంపీగా మీ నమ్మకాన్ని నిలబెడుతాను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఎన్నికలకు ప్రతిసారి పదవిలో ఉన్న ఐదేళ్ళు ఏం చేశానో ప్రజలకు నివేదిక ఇస్తున్నానని తెలిపారు. తెలంగాణ, సికింద్రాబాద్ అభివృద్ధి కోసం చేసిన పనులను ప్రజలు తెలియజేశానని అన్నారు. కేంద్ర మంత్రిగా నాకు మూడు శాఖలను అప్పజెప్పారు మోడీ అన్నారు. కేంద్ర మంత్రిగా, పార్టీ అధ్యక్షుడిగా పని చేస్తున్నానని తెలిపారు. 2004 నుంచి నాకు ఓటేసిన వారు తలదించుకునేలా చేయలేదన్నారు. నైతిక విలువలతో పని చేశానని అన్నారు. నన్ను గెలిపించండి.. సికింద్రాబాద్ ఎంపీగా మీ నమ్మకాన్ని నిలబెడుతాను అన్నారు.నేను ఎవరి మీద దౌర్జన్యాలు చేయలేదన్నారు. భూదందాలు చేయలేదు.. కాంట్రాక్టర్లను బెదిరించలేదన్నారు. ఎవరి పైన వివక్ష చూపించలేదు.. కక్ష కట్టలేదన్నారు. పార్టీ ఆదేశానుసారం సికింద్రాబాద్ ఎంపీగా పోటీ చేస్తున్నానని తెలిపారు. తనని ఆశీర్వదించాలని కోరుతున్నానని, నాల్గో



సారి రాష్ట్ర అధ్యక్షుడిగా పని చేస్తున్నానని తెలిపారు. తన శ్వాస, నా ఊపిరి పార్టీనే.. పార్టీ లేకపోతే నేను లేనని అన్నారు. అన్ని పార్టీల కంటే ముందే అభ్యర్థులను ప్రకటించాం.. ప్రచారాన్ని స్టార్ట్ చేశామన్నారు. ప్రజల ఆదరణలో కూడా ముందున్నామన్నారు. రాష్ట్రంలో అన్ని పార్టీల కంటే అత్యధిక సీట్లు గెలుస్తున్నామని తెలిపారు.బీఆర్ఎస్ కు డిపాజిట్లు కూడా రావని కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీతోనే మనకు ప్రధాన పోటీ అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓట్లు అడిగే నైతిక హక్కు లేదన్నారు. రాహుల్ గాంధీ గ్యారంటీలు ఇవ్వకుండా ఓట్లు ఎలా అడుగుతావు.? అని ప్రశ్నించారు. హామీల పేరుతో కాంగ్రెస్ పార్టీ వెన్నుపోటు పొడిచిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ శకం ముగిసిందన్నారు. బీఆర్ఎస్ కు ఒక సీటు వచ్చినా.. రాకున్నా చేసేదేం లేదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ కు మేమే పోటీ, మేమే ప్రత్యామ్నాయమన్నారు.

# అబద్ధాలతో పోటీపడుతున్న కాంగ్రెస్

## రైతురుణమాఫీపై భట్టి వ్యాఖ్యలపై హరీష్ రావు ఖండన

హైదరాబాద్,ఏప్రిల్19: కాంగ్రెస్ పాలనలో అబద్ధాల పోటీ కొనసాగుతోందని బిఆర్ఎస్ అగ్రనేత, సిద్ధిపేట ఎంఎల్ఎ టి.హరీశ్‌రావు పేర్కొన్నారు. రైతుల రుణమాఫీపై సిఎం, డిప్యూటీ సిఎం పోటీపడి అబద్ధాలు మాట్లాడుతున్నారని ఎక్స్ వేదికగా విమర్శించారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు, నూరు అబద్ధాలతో సమానమని మరోసారి నిరూపితమైందని వ్యాఖ్యానించారు. అబద్ధాల్లో సిఎం రేవంత్ రెడ్డితో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క పోటీ పడుతున్నారన్నారు. నిరుద్యోగ భృతిపై కాంగ్రెస్ పార్టీ ఎలాంటి హామీ ఇవ్వలేదని నిండు అసెంబ్లీలో ప్రకటించి అభాసుపాలైన భట్టి.. తాజాగా రుణమాఫీపై కూడా నాలుక మడత పెట్టారని పేర్కొన్నారు. వంద రోజుల్లో రుణమాఫీ చేస్తామని హామీ ఇవ్వలేదని భట్టి విక్రమార్క చెప్పడం 70 లక్షల మంది రైతులను ఘోరంగా వంచించడమే అని మండిపడ్డారు. డిసెంబర్ 9నే 2 లక్షల రుణమాఫీ చేస్తామని రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్షుడి హోదాలో చెప్పడమే గాక, ముఖ్యమంత్రిగా మొదటి సంతకం రుణమాఫీపైనే అని చెప్పిన విషయం భట్టికి తెలియనట్టు నటించడం హాస్యాస్పదం అని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఏరు దాటే దాకా ఓడ మల్లన్న, ఏరు దాటాక బోడి మల్లన్న అన్నట్లు ఉంది కాంగ్రెస్ నాయకుల పరిస్థితి అని విమర్శించారు. ఎన్నికల ముందు హామీల వర్షం గుప్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ, అయిపోయాక మొండి చేయి చూపిస్తున్నదని పేర్కొన్నారు. ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో తప్పక బుద్ధి చెబుతారని అన్నారు. నిన్న నిరుద్యోగ భృతిపై ఎగవేత ? నేడు రైతు రుణ మాఫీపై దాట వేత ధోరణి ప్రదర్శిస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ నేతల మోసాలకు ఇవిగో సాక్ష్యాలు అంటూ హరీశ్‌రావు ఎక్స్‌లో వీడియోను పోస్టు చేశారు.

# మెగాస్టార్‌ను కలిసిన రష్యన్ ప్రతినిధులు

హైదరాబాద్,ఏప్రిల్19: మెగాస్టార్ చిరంజీవి రష్యా ప్రతినిధులతో సమావేశమయ్యారు. మాస్కో నుంచి వచ్చిన ప్రభుత్వ ప్రతినిధులు హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని చిరంజీవి నివాసంలో ఆయనతో భేటీ అయ్యారు. తెలుగు చిత్ర పరిశ్రమకు తాము అందించే సహకారంపై రష్యా బృందం చిరంజీవితో చర్చించారు. రష్యాలో తెలుగు చిత్రాల షూటింగ్‌తో పాటు మరిన్ని అంశాలపై వారితో చిరంజీవి మాట్లాడినట్లు తెలుస్తోంది. రష్యాలో తెలుగు సినిమాలను ప్రమోట్ చేయడానికి రష్యన్ ప్రతినిధులు ఆసక్తి కనబరిచినట్లు సమాచారం. రెండు పరిశ్రమల మధ్య సృజనాత్మక సహకారం అవసరమని మాస్కో సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ప్రతినిధులు ,సినీ రంగ సలహాదారులు జులియా గోలుబెవా, ఎకటెరినా జాడే చిరంజీవికి వివరించారు. తెలుగు చలన చిత్ర పరిశ్రమ, రష్యా మధ్య సృజనాత్మక సహకారాలపై ఆయనతో మాట్లాడారు. ఈ సమావేశానికి సంబంధించిన ఫోటోలు, వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. మెగాస్టార్‌ను కలిసిన వారిలో మాస్కో సాంస్కృతిక శాఖ ప్రతినిధి బృందంలోని సినిమా సలహాదారు జూలియా గోలుబెవా, క్రియేటివ్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ సెంటర్ హెడ్ ఎకటెరినా చెర్కెజ్ జాడే, ఫెడరల్ ఏజెన్సీ ఫర్ స్ట్రాటజిక్ ఇనిషియేటివ్స్ మాస్కో, యూనివర్సల్ యూనివర్సిటీ డైరెక్టర్ మరియా సిట్‌కోవ్‌స్కాయా ఉన్నారు. మాస్కో సాంస్కృతిక మంత్రిత్వ శాఖ వెల్లడించిన అంశాల పట్ల హర్షం వ్యక్తం చేసిన చిరంజీవి ఇరు దేశాల మధ్య సాంస్కృతిక బంధాన్ని మరింత పెంచేందుకు కృషి చేయడం ఆనందంగా ఉందన్నారు. తెలుగు సినిమాల చిత్రీకరణలో రష్యాకు తగిన ప్రాధాన్యత ఉండేలా తెలుగు సినీ పరిశ్రమ తరపున చిరంజీవి వారికి హామీ ఇచ్చారు.

## ఎంపీ బిబి పాటిల్ ఎన్నిక చెల్లదంటూ హైకోర్టులో వేసిన పిటిషన్ డిస్మిస్



జహీరాబాద్, ఏప్రిల్ 19( ప్రజా జ్యోతి న్యూస్ ) గురువారం నిర్వహించిన విలేకరు సమావేశంలో వారు మాట్లాడుతూ 2019 లో జరిగిన ఎంపీ ఎన్నికల్లో జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్ ఎన్నిక చెల్లదంటూ, ఎంపీ బీబీ పాటిల్ ఎన్నికల కమిషన్‌కు సమర్పించిన అఫిడవిట్‌లో తనపై నమోదైన క్రిమినల్ కేసుల వివరాలను వెల్లడించలేదని, ఎన్నికల కమిషన్ నిబంధనలు పాటించనందున ఎన్నిక రద్దు చేయాలని అప్పుడు కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయిన ఎంపీ అభ్యర్థి మదన్ మోహన్‌రావు వేసిన కేసును హైకోర్టు తాజాగా కొట్టివేస్తూ ఉత్తర్వులు జరిచేసిందని బిజెపి నాయకులు మీడియాకు వెల్లడించారు. ఈ సందర్భంగా అడ్వకేట్ పాండురంగారెడ్డి మాట్లాడుతూ జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్‌పై కాంగ్రెస్ అభ్యర్థి ఆరోపించిన విధంగా ఎన్నికల కమిషన్‌కు సమర్పించిన అఫిడవిట్‌లో ఎలాంటి క్రిమినల్ కేసులు లేవని, ఫిర్యాదు దారుడైన మదన్ మోహన్ కోర్టుకు సమర్పించిన కాగితాలన్నియు అబద్ధమని కోర్టు నిర్ధారణకు వచ్చి కేసును డిస్మిస్ చేయడం జరిగిందని వెల్లడించారు. దేశాన్ని ప్రగతి పథంలో నడపడం కేవలం నరేంద్ర మోడీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వానికి సాధ్యమని భావించి బి బి పాటిల్ బిజెపి లో చేరడం జరిగిందని వారు తెలిపారు. కాబట్టి వికసిత భారత్ ఆకాంక్షను సాకారం చేయడానికి, ప్రజా సంక్షేమం సాధ్యం చేసేందుకు బిజెపి అభ్యర్థిగా జహీరాబాద్ నుండి ఎంపీ గా పోటీ చేస్తున్న బి బి పాటిల్ కు మేమంతా అండగా ఉంటూ వారి విజయానికి కృషి చేస్తామనివారు ప్రకటించారు. మంచి ఎప్పటికైనా విజయం సాధిస్తుందని వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు పాండురంగ రెడ్డి, ఉమాకాంత్ పాటిల్, బసవరాజ్ పాటిల్, ఎస్ అరుణ్ కుమార్, విజయ్ మోహన్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, సుభాష్ రెడ్డి, శివాజీ పాటిల్, ఏక్ నాథ్ పాటిల్, సంతోష్ పాటిల్, మల్లప్ప, విజేందర్ రెడ్డి, రాజు స్వామి, దినేష్, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ బెల్ట్ షాపులపై టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు



కోహెడ, ఏప్రిల్ 19(ప్రజా జ్యోతి) కోహెడ పోలీస్ స్టేషన్ పరిధిలోని రామచంద్రాపూర్ గ్రామంలో.. ప్రభుత్వ అనుమతులు లేకుండా, బెల్ట్ షాప్ లు (మద్యం) విక్రయిస్తున్నట్లు నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్, కోహెడ పోలీసులు శుక్రవారం రైడ్ చేశారు. గ్రామానికి చెందిన భీమగాని రంజిత్ ఇంటిలో 20.140 లీటర్ల బీర్లు విస్కీ బాటిల్స్.., ఇదే గ్రామానికి చెందిన మరొకరు గుణల కనకయ్య వద్ద 28.660 లీటర్ల బీర్లు విస్కీ బాటిల్స్ స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు కథనం మేరకు ఇండ్లలో, హోటల్లలో, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో, కిరాణా షాపులలో, ఇతర దుకాణాలలో ఎలాంటి ప్రభుత్వ పర్మిషన్ లేకుండా అక్రమంగా బెల్ట్ షాప్ నడిపిన, అలాగే బహిరంగ ప్రదేశంలో కానీ ఇళ్లల్లో గానీ పేకాట ఆడిన సమాచారం అందించాలని కోరారు. జూదం పేకాట ఆడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనుమతి లేకుండా ఇసుక, పిడిఎస్ రైస్, అక్రమ రవాణా చేసిన, పేకాట, జూదం, గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయించిన కలిగి ఉన్న చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

## భువనగిరి ఎంపీ సీటు కాంగ్రెస్ గెలుస్తుంది

– కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్



చేర్యాల ప్రజాజ్యోతి : భువనగిరి ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్. శుక్రవారం చేర్యాల మండల కేంద్రంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 21వ తేదీన భువనగిరి కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి నామినేషన్ కార్యక్రమానికి జనగామ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ కార్యకర్తలు భారీగా తరలి వెళ్లాలని అన్నారు. నామినేషన్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొంటారని అన్నారు. నీతి నిజాయితీకి కేరాఫ్ అడ్రస్ నాగపురి కుటుంబం అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కొమురవెల్లి ఆలయ చైర్మన్ ఒక ఎస్సికి ఇచ్చిన ఘనత తన తండ్రి మాజీ ఎమ్మెల్యే నాగపురి రాజలింగం ది అన్నారు. భువనగిరిలో కాంగ్రెస్ అభ్యర్థి చామాల కిరణ్ కుమార్ రెడ్డి భారీ మెజార్టీతో గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు.

## 24న విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం

– భగవాన్ శ్రీశ్రీశ్రీ విశ్వ యోగి విశ్వంజి మహారాజ్

దివ్య అశీస్సులతో గురు పీఠం చైర్మన్ శివకుమార్ గౌడ్



శివంపేట ప్రజాజ్యోతి: శ్రీ శాస్త్రుల వెంకటేశ్వర శర్మ శ్రీ గురు పీఠం సర్వాధికార ట్రస్ట్ సభ్యులు నిర్ణయించిన విధంగా ఈనెల 24న చైత్ర బహుళ పౌర్ణిమ రోజున గూడూరు గ్రామం లోని శ్రీ గురు పీఠం బాలాలయంలో శ్రీ దత్తాత్రేయ మహాస్వామి మరియు శ్రీ షిరిడి సాయిబాబా బాల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఉ ంటుందని గ్రూప్ పీఠం చైర్మన్ తెలిపారు,శ్రీ దత్తాత్రేయ స్వామి,శ్రీ షిరిడి సాయిబాబా విగ్రహాలను ఉదయం ఐదు గంటలకు గూడూరు గ్రామంలో నగర సంకీర్తన ప్రారంభించి 6 గంటలకు శ్రీ గురు పీఠం ప్రాంగణంలోని బాలాలయంకు కు చేర్చబడుతుంది అని ఈ పరమ పవిత్రమైన కార్యక్రమానికి దత్త స్వరూపులు శ్రీ అవధూత గిరి మహారాజ్ దత్తగిరి ఆశ్రమం బర్దిపూర్ గారు విచ్చేస్తున్నారు అని అన్నారు,అదేవిధంగా శ్రీ గురు పీఠం ట్రస్ట్ సభ్యులు మోహన్ రావు ఆధ్వర్యంలో శ్రీ సాయి దర్బార్ నాగారం వారి భక్త బృందం వేద పండితులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారని తెలిపారు.శ్రీ దత్తాత్రే మహా స్వామి,శ్రీ షిరిడి సాయిబాబా విగ్రహ ప్రతిష్ట పూజా కార్యక్రమం తర్వాత అభిషేక అష్టోత్తర గురుపాదుకా స్తోత్రం, పూజా కార్యక్రమం తర్వాత శ్రీ దత్తాత్రేయ మహాస్వామి,శ్రీ షిరిడి సాయిబాబా మూల మంత్రాలతో త్రిమూర్తుల అవతారమైన జ్ఞానప్రదాత దత్తాత్రేయ స్వామి రుద్ర హోమములతో హవనం నిర్వహించబడుతుంది అని తదుపరి శ్రీ గురు హారతితో సహా శ్రీ షిరిడి సాయిబాబా మధ్యాహ్న హారతి ఉంటుంది అని భక్తులందరికీ ప్రసాద వితరణ శ్రీ షిరిడి సాయిబాబా విభూతి వితరణ అన్నప్రసాద వితరణ ఉంటుంది అన్నారు,శ్రీ గురు పీఠం చాటబల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భగనాన్ శ్రీశ్రీశ్రీ విశ్వ యోగి విశ్వంజి మహారాజ్ కరకములచే నిర్వహించిన శిలాన్యాస చిత్రమాలికలు వార్తల తో కూడిన శ్రీ గురు వైభవము పుస్తక ఆవిష్కరణ ఉ ంటుంది. భవిష్యత్తులో శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ నిర్మిస్తున్న శ్రీ దత్తాత్రేయ మహాస్వామి పంచాయతనం,శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయాల గురించి భక్తులందరికీ తెలిసే విధంగా అన్ని విషయాలు పుస్తకంలో పొందుపరచమని తెలిపారు,

## నేషనల్ నవక్రాంతి పార్టీ మెదక్ ఎంపీ అభ్యర్థిగా సిలివేరీ ఇంద్రాగౌడ్



మర్కూక్ ఏప్రిల్ 19(ప్రజాజ్యోతి )మర్కూక్ మండలం పాములపర్తి గ్రామ నేషనల్ నవక్రాంతి పార్టీ ఎంపీ అభ్యర్థి గా పోటీ చేస్తున్న సిలివేరీ ఇంద్రాగౌడ్ హైదారబాద్ . స్టేట్ ఆఫీస్ లో నేషనల్ నవక్రాంతి పార్టీ జాతీయ అధ్యక్షుడు కనకం శ్రీనివాస్ రావు చేతుల మీదుగా బీపారం తీసుకున్న సిలివేరీ ఇంద్రాగౌడ్ మెదక్ ఎంపీ అభ్యర్థిగా అవకాశం కల్పించిన అధ్యక్షుడికి ధన్యవాదాలు తెలియజేస్తూ ప్రజా ఓట్లతోమెదక్ పార్లమెంటరీ అభ్యర్థి గా విజయం సాధిస్తానని సిలివేరీ ఇంద్రాగౌడ్ తెలియజేశారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజా జ్యోతి, సిద్దిపేట, కొండపాక : సిద్దిపేట జిల్లా కొండపాక మండలం వెలికట్ట చౌరస్తా వద్ద శుక్రవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మృతిచెందారు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బచ్చన్నపేటకు చెందిన అశోక్(70) అనే వ్యక్తి సిద్దిపేటకు వెళుతుండగా హైదరాబాద్ నుంచి సిద్దిపేటకు వెళ్తున్న మినీ గూడ్స్ వాహనం ముందు టైరు పగిలిపోవడంతో స్కూటీపై వెళ్తున్న వ్యక్తిని వెనక నుంచి ఢీ కొట్టింది. దీంతో స్కూటీపై ఉన్న వ్యక్తి రోడ్డుపై పడడంతో తలపగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న కుకునూర్ పల్లి పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సిద్దిపేట ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## బషీరాబాద్ మండలం వీర శైవ లింగాయత్ సంఘం గౌరవ అధ్యక్షుడు ఉమేష్, అధ్యక్షుడు శ్రావణ్ కుమార్

బషీరాబాద్ ఏప్రిల్ 19 ప్రజా జ్యోతి రాష్ట్ర వీరశైవ లింగాయత్ సంఘం అధ్యక్షులు పటేల్ ఉదయ్ శంకర్, గౌరవ అధ్యక్షులు వీరేశం వారి ఆధ్వర్యంలో శుక్రవారం రోజు బషీరాబాద్ మండలం వీరశైవ లింగాయత్ కార్యవర్గ సంఘం ఎన్నుకోబడడం జరిగింది బషీరాబాద్ మండల్ వీరశైవ లింగం సంఘం అధ్యక్షులు గౌరవ అధ్యక్షుడు ఉమేష్, ఆధ్యక్షుడు శ్రావణ్ కుమార్, ఉపాధ్యక్షులు మల్లికార్జున్, రాజేంద్ర కుమార్ బసంత్ రావు , సోమిశెట్టి జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శులు ప్రభాకర్, కార్యనిర్వాహక కార్యదర్శి రాజశేఖర్, సహా కార్యదర్శి శివ శంకర్, ఉమామహేశ్వరి, జగదీశ్వర్, కార్యవర్గ సభ్యులు, విజయ్ కుమార్, సంతోష్,నిశాంత్ కుమార్,అనిల్ కుమార్, ఎన్నుకోవడం జరిగింది, ఈ సందర్భంలో గౌరవ అధ్యక్షులు అధ్యక్షుడు శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ఈ కమిటీని ఎన్నుకున్నందుకు రాష్ట్ర వీరశైవ సంఘం అధ్యక్షులకు ప్రత్యేక ధన్యవాదాలు, మా మీద నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించినందుకు, తప్పకుండా సంఘానికి ఎటువంటి సమస్యలు వచ్చినా పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వీర శైవ సంగం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి బిఆర్ఎస్ పార్టీల నాయకులు కాంగ్రెస్‌లో చేరిక



**గజ్వేల్ ఏప్రిల్ 19(ప్రజాజ్యోతి )**సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం మైనం పల్లి హనుమంతరావు మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే మరియు ఎలక్షన్ రెడ్డి మెదక్ జిల్లా డి సి సి బి మాజీ అధ్యక్షులు ఆధ్వర్యంలో గజ్వేల్ మున్సిపాలిటీ చెందిన బిజెపి బి ఆర్ ఎస్ పార్టీకి చెందిన నాయకులు శుక్రవారం పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది మున్సిపల్ మాజీ చైర్మన్ గాడి పల్లి భాస్కర్ ఆధ్వర్యంలో మాజీ కౌన్సిలర్స్ మరియు సీనియర్ నాయకులు సుమారు 100 మంది కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగినది ఈ కార్యక్రమంలో గజ్వేల్ టౌన్ అధ్యక్షులు మొనగారి రాజు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గోపాల్ రావు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వంటేరు నరేందర్ రెడ్డి యూత్ రాష్ట్ర కార్యదర్శి సర్దార్ ఖాన్ గజ్వేల్ మండలం పార్టీ అధ్యక్షులు మల్లారెడ్డి వర్గల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సందీప్ రెడ్డి వర్గల్ మండల్ మాజీ ఎంపీపీ మోహన్ గజ్వేల్ మండల సేవాదళ్ అధ్యక్షులు చిట్కుల శివారెడ్డి గజ్వేల్ మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ రాజశేఖర్ రెడ్డి గజ్వేల్ టౌన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్ టౌన్ యూత్ అధ్యక్షులు నాగరాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగం రమేష్ గౌడ్ సురేష్ పంజాల రాజు గౌడ్ మతిన్ శ్రీగిరి పల్లి కుమార్ గూడెం శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సమస్యలపై సమావేశాలు ఏర్పాటు చేసి రిపోర్టు అందించాలి

– అమ్మ ఆదర్శ పాఠశాలల్లో పనులు గ్రౌండ్ చేసి పూర్తి చేయాలి

– జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి



**వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 19(ప్రజా జ్యోతి):** జిల్లా లోని స్పెషల్ అధికారులు, పంచాయితీ సెక్రెటరి లు ప్రతి గ్రామాన్నితప్పని సరిగా పర్యవేక్షించి గ్రామ సమస్యలపై సమావేశాలు ఏర్పాటు చేసి రిపోర్టు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు. శుక్రవారం టెలి కాన్ఫరెన్సు ద్వార మాట్లాడుతూ పంచాయితీ సెక్రెటరి లు ప్రతి రోజు తమ పరిదిలో ఉన్న గ్రామాలను పర్యవేక్షించాలని , గ్రామ పరిశుభ్రత , త్రాగు నీరు, విద్యుత్, వీది లైట్లు, నర్సరీ , హరితాహారం మొదలైన గ్రామ సమస్యలపై సమావేశాలు ఏర్పాటు చేసి సమస్య పరిష్కరించే విదంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామ పరిదిలో ముందు ఎలా ఉంది, తర్వాత ఎలా ఉంది అనేది ఫోటో గ్రాఫ్స్ తో పాటు రిపోర్టు ఇవ్వాలన్నారు. గ్రామ స్థాయిలో పరిపాలన పరంగా పనులు చేయాల్సిన బాధ్యత మీ పై ఉందని అన్నారు. ఎన్ ఆర్ ఇ జి ఎస్ పనులలో లేబర్ సమీకరణ చేస్తూ అనుకున్న లక్ష్యం చేరుకోవాలని అన్నారు. లేబర్ మోబిలైసేషన్ తక్కువ ఉన్న గ్రామాలపై ద్రుష్టి సారించాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా మండలం వారిగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ టెలి కాన్ఫరెన్సులో డి ఆర్ డి ఏ శ్రీనివాష్, డి పి ఓ జయసుధ , ఏం పి డి ఓ లు, ఏం పి ఓ లు సంబంధిత అదికారులు తదితరులు ఉన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలలో చేపట్టవలసిన పనులు గ్రౌండ్ చేసి పూర్తి చేయాల్సిన బాధ్యత మీఅందరి పై ఉందని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు. శుక్రవారం ఏం ఇ ఓ , ఏం పి డి ఓ , ఏ ఇ లు అదికారులందరి తో ఏర్పాటు చేసిన టెలి కాన్ఫరెన్సు ద్వార కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో అమ్మ ఆదర్శ పాఠశాలలో చేపట్టవలసిన నిర్మాణ పనులు ఒక లక్ష వరకు ఉన్న నిర్మాణ పనులు రెండు రోజులలో గ్రౌండ్ చేసి ప్రారంభించాలని ఆదేశించారు. ఏ స్కూల్ లో ఏ ఏ పనులు చేయాల్సి ఉన్నవి , స్కూల్స్ అన్ని పరిశీలించి , స్కూల్స్ లో ఫ్యాన్స్ , తలుపులు, కిటికీలు, టై లెట్స్ , కాంపౌండ్ వాల్స్ పిల్లలకు అవసరమున్న అన్ని సౌకర్యాలు కలిపించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. మంజూరైన నిదులతో పాఠశాలలో చేపట్టిన మేజర్, మైనర్ నిర్మాణ పనులు మరియు ఇ జి ఎస్ ,పంచాయతి రాజ్ ఎస్ ఈ . డి ఇ లు ,ఎ ఇ లు ఇప్పటివరకు గుర్తించిన పనులను త్వరిత గతిన పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. పాఠశాలలలో మరుగుదొడ్లు నిర్మాణ ,అదనపు గదులు, డ్రింకింగ్ వాటర్, ఎలక్ట్రిసిటీ పనులు ప్రారంభిచాలని, స్తానికంగా ఉండే ప్రజా ప్రతినిదుల సలహాలు, సూచనలు తీసుకుంటూ నాణ్యత తో కూడిన పనులు పూర్తి చేఇంచాలని అన్నారు. అన్ని మండలాల వారిగావివరాలు అడిగి తెలుసుకున్నారు. మండలాలలోని జడ్పీ హైస్కూల్లో, ప్రాథమిక పాఠశాలలో మరుగుదొడ్లు ,అదనపు గదుల నిర్మాణం పనులు పూర్తి ప్రోగ్రెస్ లోకి రావాలని , ఇ ఇ లు, డి ఇ లు పాఠశాలలో కాంపౌండ్ వాల్ , మరుగుదొడ్లు , ఇతర సదుపాయాలపై వ్యక్తిగతంగా పర్యవేక్షించాలని అన్నారు. టెలి కాన్ఫరెన్సు లో డి ఇ ఓ రేణుకా దేవి, డి ఆర్ డి ఏ శ్రీనివాస్ , డి పి ఓ జయసుధ ఏం పి డి ఓ లు, ఏం పి ఓ లు అన్ని మండలాల డి ఇ లు, ఏ ఇ లు, సంబందిత అధికారులు తదితరులు ఉన్నారు.

# త్రాగునీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి

– అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ



**వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 19(ప్రజా జ్యోతి):** తాగునీటి సరఫరాలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు యేర్పడకుండా ప్రణాళికా బద్దంగా చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులకు సూచించారు. శుక్రవారం తాండూర్ మండలం మున్సిపాలిటి పరిది మరియు గౌతాపూర్ గ్రామపంచాయతీ పరిది లో తాగునీటి సరఫరా పై మున్సిపల్ కమిషనర్ ,సంబంధిత శాఖల అధికారులతో కలిసి మిషన్ భగీరథ వాటర్ ట్యాంకు మరియు పంపు సెట్ల ను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వేసవి కాలం ఉన్నందున తాండూర్ మండలం గౌతాపూర్ గ్రామా పంచాయతి పరిదిలో మిషన్ బగీరథ తాగునీటి సరఫరాలో సమస్య రాకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలనీ, తాగునీటి సమస్య రాకుండా చూడాలన్నారు. ఎక్కడైనా నీటి ఎద్దడి తలెత్తితే వెంటనే ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని ,అవసరమైన చోట చేతి పంపులు, బోరు మోటార్లు, పైప్ లైన్ల మరమ్మతులు వంటివి సకాలంలో చేపట్టి నీటి సరఫరాను పునరుద్ధరించాలన్నారు. నీటి ఎద్దడి కారణంగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారనే మాటకు అస్కారం లేకుండా చూడాలన్నారు. ఎక్కడైనా నీటి సమస్య ఏర్పడితే వెంటనే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి తాగునీటి వ్యవస్థకు ఇబ్బంది తలెత్తకుండా చూడాలన్నారు. ఆయన వెంట జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, మున్సిపల్ కమిషనర్ విక్రం సింహ రెడ్డి, ఏ ఇ ఖాజా హుస్సేన్ , ఏంపి డి ఓ , ఏం పి ఓ సంబంధిత అధికారులు ఉన్నారు.

## ఎల్లకొండ గ్రామంలో శ్రీ పార్వతి

# పరమేశ్వరులకు అభిషేకం జరిపించిన సీతా రంజిత్ రెడ్డి

– అనంతరం ఎల్లకొండ గ్రామంలో గడపగడపకు ప్రచారం





**నవాబు పేట్ ఏప్రిల్ 19 (ప్రజాజ్యోతి)** నవాబుపేట్ మండల పరిధిలోని ఎల్లకొండ గ్రామంలో శుక్రవారం ఉదయం శ్రీ పార్వతీ పరమేశ్వరులకు సీతా రంజిత్ రెడ్డి అభిషేకం జరిపించి దైవాశీస్సులు తీసుకోవడం జరిగింది. అనంతరం ఎల్లకొండ గ్రామంలోని ప్రతి గడపకి పార్లమెంట్ అభ్యర్థి రంజిత్ రెడ్డి గురించి ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ద్వారానే ప్రజలకు బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకి అండగా ఉండే ప్రభుత్వం అన్నారు. ఈ ప్రభుత్వం ద్వారా మన గ్రామం బాగు చేసుకోవడానికి మనమంతా అభివృద్ధిలో జీవించడానికి ఎల్లప్పుడూ తోడుగా ఉండేదే కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు. మీ అందరి ఆశీర్వాదముతో దైవాశీసులతో రంజిత్ రెడ్డిని పార్లమెంటుకు పంపి తెలంగాణ రాష్ట్రంలో ఎన్నిక ఒక నిదర్శనంగా ఉండే విధంగా మీ అందరి దీవెనలు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో నవాబుపేట్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటయ్య,నవాబుపేట్ మండల్ కిసాన్ సెల్ అధ్యక్షులు గుండాల శ్రీనివాస్ రెడ్డి, నవబుపేట్ మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్, చేవెళ్ల అసెంబ్లీ యూత్ ప్రధాన కార్యదర్శి ఉపేందర్ రెడ్డి,గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీజర్స్ జరిపిన తనిఖీల్లో నగదు

# పట్టుబడిన ఒక్క కోటి 5 లక్షల రూపాయలు




**నవాబుపేట్ ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి)** నవబుపేట్ మండల పరిధిలో జరిపిన సీజర్స్ తనికిలో ఒక్క కోటి 5 లక్షల రూపాయలు పట్టుబడ్డాయని ఎస్ఐ భరత్ భూషణ్ తెలిపారు. ఎస్సై భరత్ భూషణ్ తెలిపిన వివరాల ప్రకారం లోక్సభ ఎన్నికల కోడ్ నిమిత్తం పులిమామిడి ఎక్స్ రోడ్ దగ్గర పోలీస్ సిబ్బందితో జరిపిన సీజర్స్ తనిఖీలో శంకర్పల్లి నుండి నవాబుపేట్ వస్తున్న కారు %టూ 09జూ% 0004 ఇన్నోవా క్రిష్ట కారు నందు ఒక్క కోటి 5 లక్షల రూపాయలు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. శంకరపల్లి మండలం మోకిలా గ్రామానికి చెందిన మురుగు రవీందర్ రావు ఇతని దగ్గర ఈ డబ్బుకు సంబంధించిన ఎలాంటి ఆధారాలు లేకపోవడం వల్ల డబ్బులు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఎన్నికల కోడ్ నిమిత్తం ఒక మనిషి దగ్గర 50వేల రూపాయలు మాత్రమే ఉండాలి అంతకన్నా ఎక్కువ ఉంటే తగిన ఆధారాలు ఉండాలని తెలిపారు. ఇట్టి డబ్బులు విషయమై తదుపరి విచారణ జరిపి లీగల్ డిస్పోస్ చేయడం జరుగుతుందన్నారు.

## కేంద్రంలో ప్రజాపాలన

# రావాలంటే హస్తం గుర్తుకే ఓటు వేయాలి

కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని భారీ మెజారిటీతోగెలిపించాలి

తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి





**బషీరాబాద్ ఏప్రిల్ 19 ప్రజా జ్యోతి** పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా శుక్రవారం రోజు బషీరాబాద్ మండలం ఎకాంబరి దేవాలయంలో చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి, బుయ్యాని మనోహర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి బషీరాబాద్ మండలంలో స్ట్రీట్ కార్నర్ మీటింగ్ మైల్వార్, మైల్వార్ తాండ, కాంసా న్ పల్లి, నీళ్లపల్లి, జలాల్పూర్, ఇస్మాయిల్పూర్,ఎక్మాయి, దామర్ చెడ్, స్ట్రీ ట్ కార్నర్ మీటింగ్,కొత్లాపూర్ , వాల్య నాయక్ తండ, జమ్లా నాయక్ తండ, నంద్యా నాయక్ తండ, బషీరాబాద్, స్ట్రీట్ కార్నర్ మీటింగ్, అల్లాపూర్, మంతన్ గౌడ్, గంగ్వార్, జీవన్గి,నవంద్గి, ఇందర్ చెడ్, క్యాద్గిర, కోర్విచెడ్, కోర్వి చెడ్ గని, మాసన్ పల్లి, పర్ష నాయక్ తండ, తార్య నాయక్ తండ, నావల్గా స్ట్రీట్ కార్నర్ మీటింగ్ బొజ్యానాయక్ తండ, బాబు నాయక్ తండా,హంక్యా నాయక్ తండ, పర్వత్ పల్లి, మర్పల్లి, గోట్టిగ ఖుర్దు, స్ట్రీ ట్ కార్నర్ మీటింగ్, గోట్టిగా కాలాన్, కంసాన్పల్లి, కాశీంపూర్ స్ట్రీట్ కార్నర్ మీటింగ్, మల్కన్ గిరి,కాశీంపూర్ తాండ, బాద్లపూర్ తాండ, కుపన్ కోట్, ఆ గ్రామాలలో చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్ట అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి తో కలిసి ప్రచారం నిర్వహించిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి, ఈసందర్భంలో ఎమ్మెల్యే బియ్యాని మనోహర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎంపీ రంజిత్ రెడ్డి మాట్లాడుతూ.. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తానన్న ఉద్యోగాలు ఎక్కడ ఉన్నాయని ప్రశ్నించారు, పెట్రోల్ డీజిల్ ధర పెంచడమే కాక, నల్లధనం తీసుకొస్తానని, ప్రతి ఒక్కరి ఖాతాలో, 15 లక్షల అమౌంట్ వేస్తానని చెప్పారు, ఎవరికైనా వేశారాఅని అన్నారు, దేశంలో సంక్షేమం చేసింది అంటే అది కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడే చేసిందని పేర్కొన్నారు.. పదేళ్ల బిఆర్ఎస్ బిజెపి పాలనలో పేదోడిని దోచి పెద్దోనికి పెట్టడం తప్ప ఈ రెండు ప్రభుత్వాలు చేసిందేమీ లేదు.కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల పక్షాన నిలబడే ప్రభుత్వం మళ్లీ కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఇటు రాష్ట్రంలో రేవంత్ అన్న ఆధ్వర్యంలో రాష్ట్రం మరింతగా అభివృద్ధి చెందుతుంది. దీనిలో భాగంగా మన తాండూర్ నియోజవర్గం మరింతగా అభివృద్ధి చెందుతుంది. కాబట్టి వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మీరందరూ హస్తం గుర్తుపై ఓటు వేసి చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో, ఎంపీపీ కరుణ అజయ్ ప్రసాద్, జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సింలు గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మణరావు, మాజీ జెడ్పిటిసి రాకేష్ మహారాజ్, వెంకటేష్ మహారాజ్, బుయ్యాని సత్యనారాయణ రెడ్డి, రోహిత్ మహారాజ్, పవన్ ఠాకూర్, రాము నాయక్, నరేష్ ధన్సింగ్ సిద్దు, సాయిలు గౌడ్, మాజీ సర్పంచ్ చందర్, భీమప్ప,వివిధ గ్రామాల నుంచి వచ్చిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న పంచాయతీ కార్మికుల జీతాలు

- కుటుంబ జీవన విధానం భారంగా ఉందంటున్న పంచాయతీ కార్మికులకులు

- వ్యాధులు వస్తే అప్పుచేసి తిప్పల పడుతున్నామంటున్నారు

**నవాబుపేట్ ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి)** నవాబుపేట్ మండల పరిధిలోని ఆయా గ్రామపంచాయతీలలో కార్మికులుగా పనిచేస్తున్న వారందరికీ రెండు నుంచి నాలుగు నెలల జీతాలు పెండింగ్లో ఉన్నాయని ఆయా గ్రామ పంచాయతీల కార్మికులు అంటున్నారు. గ్రామపంచాయతీలో అనేక పనులు మా చేత చేయించుకొని మాకు నెలసరి వేతనం సరైన సమయానికి ఇవ్వకపోవడం వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. గ్రామపంచాయతీలలో పనిచేయడం వల్ల ఆ వచ్చే జీతంతో కుటుంబాన్ని గడపాలని కుటుంబాన్ని కావలసిన ముడి సరుకులు తీసుకువెళ్లాలని వచ్చే జీతం పై ఆధారపడిన మా బ్రతుకులు నిరాశ మిగులుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ పనులలోని నిమగ్నమై ఉండటం వల్ల ఆర్థికంగా కుటుంబంలో అనేక సమస్య ఎదు-రుకుంటున్నామని అన్నారు. మా కుటుంబంలో ఎవరికైనా అనారోగ్యం వస్తే ఆసుపత్రికి తీసుకుపోవడానికి డబ్బులు లేక అప్పులు చేయాల్సి వస్తుందని అంటున్నారు. అయినా కానీ జీతం వస్తది కదా అని ఆశతో ఉన్న గాని రెండు నుండి నాలుగు నెలల జీతాలు ఇప్పటికీ ఆయా గ్రామపంచాయతీలో పెండింగ్ ఉన్నాయని తెలిపారు. ఇటు జీతాలు లేక అప్పిచ్చిన వారు ఇబ్బంది పెట్టడం వల్ల మా కుటుంబాలలో ప్రశాంతంగా జీవించిన రోజులు కరువయ్యాయని అంటున్నారు. గ్రామంలోని మురికి వాసనకు అన్ని రకాల గ్రామ పరిశుభ్రత ప్రయాస పడుతున్న మా జీవితాలలో నెలసరి వేతనం ప్రతినెల ఇవ్వకపోవడం చాలా బాధాకరమని బాధపడుతున్నామని తెలిపారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మాపై దయతలిచి మాకు రావలసిన వేతనాలు ఇప్పించి మా కుటుంబాలను ఆదుకోవాలని తెలిపారు.గ్రామంలోని మురికి వాసనకు అన్ని రకాల గ్రామ పరిశుభ్రత ప్రయాస పడుతున్న మా జీవితాలలో నెలసరి వేతనం ప్రతినెల ఇవ్వకపోవడం చాలా బాధాకరమని బాధపడుతున్నామని తెలిపారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మాపై దయతలిచి మాకు రావలసిన వేతనాలు ఇప్పించి మా కుటుంబాలను ఆదుకోవాలని తెలిపారు.

## సివిల్ సర్వీసెస్ ర్యాంకర్

# మహమ్మద్ ఆస్థాక్‌కు విడిడిఎఫ్ జిల్లా కలెక్టర్‌చే ఘన సన్మానం

– జిల్లా నుంచి ర్యాంకులు మట్టిలో మాణిక్యాలకు నిదర్శనం



**వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 19( ప్రజాజ్యోతి):** మట్టిలో మాణిక్యాలు ఉంటాయనడాని కి వికారాబాద్ జిల్లా నుండి సివిల్ సర్వీ సెస్ లో ఉత్తమ ర్యాంకులు సాదించిన మారుమూల గ్రామాల విద్యార్థులే నిదర్శనమని వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్ చాంబర్ లో సివిల్ సర్వీసెస్ లో జిల్లా నుండి ఉత్తమ ర్యాంకులు సాదించిన అభ్యర్థులకు వికారాబాద్ డిస్ట్రిక్ట్ డెవలప్ మెంట్ ఫోరం వీడి డిఎఫ్, ఎన్ఎస్పి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో పెద్దేముల్ మండలం గొట్లపల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ ఆస్థాక్ (770) ను జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, రాష్ట్ర బిసి కమీషన్ సభ్యుడు శుభప్రద్ పటేల్, విడిడిఎఫ్ అధ్యక్షుడు శ్రీనివాస్, పలువురు విడిడిఎఫ్ ప్రతినిధులు శాలువా, మెమెంటో, పూలమాలచే ఘనంగా సన్మానించారు. ఈ సంధర్భంగా ఆస్థాక్ తల్లిదండ్రులకు జిల్లా కలెక్టర్, విడిడిఎఫ్ ప్రతినిధులు అభినం దనలు తెలిపారు. భవిష్యత్తులో ఉన్నత స్థానానికి చేరి తల్లిదండ్రులకు, సమా జానికి సేవ చేయాలని ఆస్థాక్ కు తెలిపారు. ఈ సందర్భంగా శుభప్రద్ పటేల్, శ్రీనివాస్ లు మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా నుండి ఒకప్పుడు ఉస్మానియా యూని వర్శిటీలో పీజీ ర్యాంకు వస్తేనే సంబరపడే వారని, ఇప్పుడు సివిల్ సర్వీసెస్, గ్రూప్–%×,××%,ఎంబిబిఎస్, ఐఐటి, ఐఐఎం లాంటి ప్రముఖ కోర్సు లలో కూడా వికారాబాద్ జిల్లా విద్యార్థు లు సీట్లు,ఉత్తమ ర్యాంకులు సాదిస్తున్నారని అన్నారు. వికారాబాద్ ప్రముఖ ఎడ్యుకేషనల్ హబ్ గా ,ప్రతిభావంతుల ను అందజేసే ప్రాంతంగా వికారాబాద్ అభివృద్ది సాదించాలని విడిడిఎఫ్ ఆశిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉత్తమ ర్యాంకులు, సీట్లు సాదించిన వారిని విడిడిఎఫ్ అధ్వర్యంలో ఘనంగా సన్మానిస్థూ జిల్లా విద్యా ర్థులకు ప్రోత్సా హాన్ని ఇస్తూ, జిల్లా నుండి భవిష్యత్తులో మరిన్ని అవకాశాలను సాదించేలా కృషి చేస్థున్నామన్నారు. ఇటీవల వికారాబాద్ జిల్లా నుండి భారీ సంఖ్యలో( 49) ఎస్ఐ లుగా ఎంపి కైన అభ్యర్థులను విడిడిఎఫ్ ఘనం గా సన్మానించిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో విడిడిఎఫ్ ప్రతినిధు లు మారుతీ, తిరుపతిరెడ్డి, ఫకృద్దీన్, మానిక్ రెడ్డి, కేదార్నాథ్, సుజిత్ మఠం లా, ఆస్థాక్ తల్లిదండ్రులు మహమ్మద్ జాఫర్,రిజ్వాన్ బేగం, పలువురు కుటుంబ సభ్య లు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలకు ఎంపికైన

# విద్యార్థికి అభినందనలు తెలిపిన ఉపాధ్యాయులు



**కొడంగల్ ఏప్రిల్ 19 ప్రజా జ్యోతి న్యూస్::** కొడంగల్ పురపాలక పరిధిలో గల పాత కోడంగల్ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థి మహమ్మద్ అయాన్ ఐదవ తరగతి గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణుడై మహాత్మా జ్యోతిబా గురుకులానికి ఎంపికైన శుభ సందర్భంగా పాఠశాల హెడ్మాస్టర్ ఇల్లూరి క్రాంతి కుమార్ ఉపాధ్యాయురాలు సంధ్య అభినందనలు తెలియజేశారు.

# భారతీయ జనతా పార్టీకే మా మద్దతు గిరిజనులు

– గిరిజనులను మోసం చేసిన పార్టీలకు తగిన బుద్ధి చెబుతాం



**కొడంగల్ ఏప్రిల్ 19 ప్రజా జ్యోతి న్యూస్::** కొడంగల్ మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ బిజెపి గిరిజన మోర్చా అధ్యక్ష, ఉపాధ్యక్ష, కార్యదర్శిల విస్తృత సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి పాలమూరు జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు ధర్మానాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ లోక్సభ ఎన్నికల్లో పాలమూరు జిల్లా భారతీయ జనతా పార్టీ అభ్యర్థి అరుణమ్మ గెలుపునకు కృషి చేయాలని బిజెపి గిరిజన మోర్చా సభ్యులకు తగు సూచనలు ఇచ్చారు ప్రతి మండలానికి ఐదుగురు చొప్పున గిరిజన మోర్చా సభ్యులను నియమించుకోవాలని ఆయా మండలాలలోని ప్రతి తండా లో నివసిస్తున్న గిరిజనులను కలిసి భారతీ–య జనతా పార్టీకి ఓటు వేసే విధంగా కృషి చేయాలని అలాగే తండాల నుంచి బతుకుదెరువు కోసం వెళ్లిన గిరిజనులతో మాట్లాడి భారతీ–య జనతా పార్టీకి ఓటు వేసి గెలిపించాలని పాలమూరు జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించే బాధ్యత మాది అని తెలియజేసి భారతీయ జనతా పార్టీకి ఓట్లు వేయించాలని పాలమూరు భారతీయ జనతా పార్టీ అభ్యర్థి అరుణమ్మకు నియోజకవర్గంలోని ప్రతి ఒక్క గిరిజన బిడ్డ ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు రవి నాయక్ కోడంగల్ టౌన్ బిజెపి అధ్యక్షుడు గంటి సర్వేశ్, గిరిజన మోర్చా నాయకుడు రవీందర్ నాయక్ , మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు సముద్రమ్మ, పలు మండలాలకు చెందిన గిరిజన మోర్చా అధ్యక్ష కార్యదర్శులు వార్యా రాజశేఖర్ , రాములు రాథోడ్, శ్రీను నాయక్, కేతావత్ శేషు, మల్లేష్ నాయక్, రాజు నాయక్, గోవింద నాయక్, ఎరుకల శ్రీనివాస్, రతన్ నాయక్, జైపాల్ నాయక్, వీరేష్ నాయక్, మారాట రాజు, బసవరాజ్ మరియు బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహబూబ్ నగర్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగర వేయాలి

**కేశంపేట్ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచందర్ రెడ్డి నామినేషన్ ర్యాలీలో పాల్గొన్న జెడ్పిటిసి**

కొత్తూరు ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి)
మహబూబ్ నగర్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగర వేయాలి అని కేశంపేట్ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి అన్నారు. శుక్రవారం మహబూబ్నగర్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచందర్ రెడ్డి నామినేషన్ ర్యాలీలో కేశంపేట్ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె



మాట్లాడుతూ..పార్లమెంట్ ఎన్నికలలో మహబూబ్నగర్ గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసేందుకు కృషి చేయాలని కార్యకర్తలకు ఈ సందర్భంగా ఆమె కోరారు.

## కొందుర్గు ఎంపీపీ జంగయ్య నూతన గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి

పాల్గొన్న మాజీ జెడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్

కొత్తూరు ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి)
రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గంలోని కొందుర్గు మండల పరిధిలో ఉమ్మెంతల గ్రామంలో ఎంపీపీ జంగయ్య నూతన గృహప్రవేశం పూజ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ శ్యామ్





సుందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, కొందుర్గు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హైదర్ నగర్ డివిజన్ అధ్యక్షుని సమక్షంలో నూతన యువమోర్చా కమిటి

**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 19 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని123 హైదర్ నగర్ డివిజన్ లో యువమోర్చా అధ్యక్షుడు కృష్ణ సంగని సమక్షంలో నూతన యువమోర్చా కమిటిని ఏర్పాటు చెయ్యడం జరిగింది.ఉపాధ్యక్షుడిగా ఆకాశ్, ప్రధాన కార్యదర్శులు గా సాయి తేజ,ప్రసాద్, కార్యదర్శులుగా శామ్యూల్ మరియు సందీప్ సింగ్ లను నియమించటం జరిగింది.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు నవీన్ గౌడ్ ,ఓబీసీ అధ్యక్షులు శేషయ్య,కోశాధికారి బాలాజీ ,ఉపదక్షులు మల్లేష్, కొడాలి ప్రసాద్,అభి తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే అధికారులను ఉపేక్షించం - మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 19(ప్రజా జ్యోతి )
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, జీడిమెట్ల ఇండస్ట్రియల్ ఏరియా లోని హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై కార్యాలయాన్ని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ సందర్శించారు. డొమెస్టిక్ వాటర్ కనెక్షన్ ఉన్నవాళ్లకు సరైన సమయానికి నీళ్లు సరఫరా కావడం



లేదని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ దృష్టికి పలువురు తీసుకురాగా, ఆయన ఈరోజు వాటర్ బోర్డు కార్యాలయానికి వచ్చి అధికారులతో మాట్లాడారు. ఎండాకాలంలో నీటి ఎద్దడి లేకుండా, డొమెస్టిక్ కనెక్షన్ ఉన్నవాళ్లకు గంటల వ్యవధిలోనే నీటి సరఫరా జరగాలని అధికారులకు సూచించారు. డొమెస్టిక్ కనెక్షన్ల పేరిట కమెర్షియల్ కనెక్షన్ లు ఉన్నవారికి నీటిని సరఫరా చేస్తూ, దందాలు చేసే అధికారులను ప్రభుత్వం ప్రోత్సహించదని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు ఎండాకాలంలో నీటి కొరత లేకుండా చర్యలు తీసుకుంటుందని అన్నారు. అధికారులు ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకొచ్చే విధంగా పనిచేస్తే ఉపేక్షించేదిలేదని హెచ్చరించారు. స్థానికంగా ఎటువంటి ఇబ్బందులు ఉన్నా తాను ఉన్నతాధికారులతో మాట్లాడుతానని హామీ ఇచ్చారు

## కౌకంట్ల గ్రామంలో బిజెపి ఇంటింట ప్రచారం

చేవెళ్లలో బిజెపిని గెలిపించి మోడీకి బహుమతిగా ఇద్దాం బిజెపి మండల ప్రధాన కార్యదర్శి అత్తెలి అనంత్ రెడ్డి

చేవెళ్ల ఏప్రిల్ 19(ప్రజా జ్యోతి):
చేవెళ్ల బిజెపి ఎంపీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ శుక్రవారం చేవెళ్ల మండలం కౌకుంట్ల గ్రామంలో బిజెపి నాయకులు ఇంటింట ప్రచారం నిర్వహించారు.



ఈ సందర్భంగా బిజెపి మండల ప్రధాన కార్యదర్శి అత్తెలి అనంత్ రెడ్డి మాట్లాడుతూ... చేవెళ్ల గడ్డపై కాషాయ జెండా ఎగరవేయాలని కొండ విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.నరేంద్రమోదీని మరోసారి పీఎంను చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. చేవెళ్ల ఎంపీగా కొండ విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపించి ప్రధానమంత్రికి కానుకగా ఇవ్వాలని పిలుపునిచ్చారు. ప్రజలు బీజేపీకి ఓటువేసి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి యువ నాయకులు మాల్గారి వైభవ్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, జయసింహారెడ్డి, బొబ్బిలి కుమార్ గౌడ్, కౌకుంట్ల గ్రామ భూత అధ్యక్షులు కొండ నాందేవ్ గౌడ్, సారా కరణ్, మాధవరావు, సారా శివకుమార్, బుషికేసి గౌడ్, దండు నర్సింలు, నాగార్జున రెడ్డి, నాగార్జున గౌడ్, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



చేవెళ్ల ఘనపూర్ లో గ్రామ దేవతల ప్రతిష్టాపన మహోత్సవంలో చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రంజిత్ రెడ్డిని గ్రామస్తులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల జెడ్పిటిసి మర్పల్లి మాలతి కృష్ణారెడ్డి, నర్సింలు, రామ్ రెడ్డి, రఘువీరా రెడ్డి, శగిరిధర్ రెడ్డి, శ్యామ్, రాజేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.
చేవెళ్ల ప్రజా జ్యోతి

# ఆరోగ్య కేర్ హాస్పిటల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి

నందిగామ, ఏప్రిల్ 19(ప్రజాజ్యోతి):
షాద్ నగర్ నియోజకవర్గం కొందుర్గు మండల కేంద్రంలో ఆరోగ్య కేర్ హాస్పిటల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, ప్రజలకు మంచి వైద్యాన్ని అందించాలని ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే అన్నారు..



ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ శ్యామ్ సుందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ మరియు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు ప్రారంభోత్సవ కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే, మాజీ జడ్పీటీసీ, మాజీ ఎంపీపీ మరియు తదితరులు శాలువతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపిన హాస్పిటల్ యాజమాన్యం.

## ఆపదలో ఆపన్నహస్తం..

**-రోడ్డు ప్రమాదంలో గాయపడిన శ్రీనుకు ఆర్థిక సాయం అందించిన త్రిషాదామోదర**

అందోల్, ఎప్రిల్ 19 (ప్రజాజ్యోతి):
రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సీను నాయక్ కు యువనాయకురాలు



త్రిషాదామోదర్ ఆర్థిక సాయం చేసి ఆపన్న హస్తాన్నందించారు. వివరాల్లోకి వెలితే లంబడి శీను నాయక్ కొన్నిరోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ప్రభుత్వ ఆసుపత్రిలో శీను చికిత్స పొందుతున్నాడనే విషయం త్రిషాదామోదర్ దృష్టికి తీసుకు వెళ్ళడంతో ఆమె వెంటనే స్పందించి, జిల్లా హాస్పిటల్ సూపర్డెంట్ తో మాట్లాడి శీనుకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. శీనుకు తక్షణసాయం కింద 20,000 రూపాయలు అందించి ఆర్థిక సాంత్వన చేకూర్చారు. యువనాయకురాలు త్రిషమ్మ స్పందించి ఆదుకోవడం పట్ల శీనుకుటుంబీకులు ఆనందం వ్యక్తంచేసారు.

## శ్రీశైల మల్లికార్జున సన్నిధిలో మంత్రి దామోదర

అందోల్, ఎప్రిల్19 (ప్రజాజ్యోతి):
తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రి దామోదర రాజనర్సింహ శుక్రవారం శ్రీశైలంలోని శ్రీ భ్రమరాంబ మల్లిఖార్జున స్వామి వార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఉన్న గోవులకు మేత తినిపించారు. ఆలయ ప్రాంగణంలో ఉన్న ఆవులకు



మల్లికార్జున స్వామి దర్శనానికి వచ్చిన భక్తులు ప్రేమగా మేత తినిపించడం పరిపాటిగా కొనసాగుతున్న సాంప్రదాయం.

## బీఎస్ఎస్ఎఫ్ సహకారంతో ప్రభుత్వ బడికి చేయూత

హెచ్ఎంకు చెక్కు అందజేసిన బీఎస్ఎస్ఎఫ్ ప్రతినిధులు

యాచారం, ఏప్రిల్ 19 (ప్రజాజ్యోతి): ప్రభుత్వ పాఠశాల బలోపేతం కోసం (బిఎస్ఎస్ఎఫ్) భారత్ సేవా సహకార ఫోరం తన ఆర్థిక చేయూతను అందించింది. ఆ సంస్థ చైర్మన్ బసవరాజు శ్రీనివాస్ సహకారంతో గున్గల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న పనుల నిమిత్తమై రూ.2 లక్షల చెక్కులను ఆ సంస్థ ప్రతినిధులు మహమ్మద్



సాబేర్, నాగేశ్వరరావు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాండురంగారెడ్డికి అందజేశారు. సాబేర్ మాట్లాడుతూ.. బిఎస్ఎస్ఎఫ్ సహకారంతో పాఠశాలకు కొత్తదనం చేకూర్చాలన్న ఉద్దేశంతోనే పాఠశాల భవనానికి దాదాపు రెండు లక్షలతో రంగులు వేయించడం జరిగిందన్నారు. భవిష్యత్తులో బిఎస్ఎస్ఎఫ్ సహకారంతో నియోజకవర్గంలోని ప్రభుత్వ బడులు అభివృద్ధి చెందేలా బిఎస్ఎస్ఎఫ్ చైర్మన్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. బిఎస్ఎస్ఎఫ్ నిరంతరం ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతూ ఆర్థికంగా అండగా నిలుస్తున్న ఆ సంస్థ చైర్మన్ శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.. పాఠశాలకు పూర్వ వైభవం తెచ్చేలా విద్యార్థుల సంఖ్యను పెంపొందించేందుకు కృషి చేస్తామన్నారు. బిఎస్ఎస్ఎఫ్ సహకారంతో పాఠశాల రూపురేఖలు మారాయని సంస్థ తరఫున నిరంతరం అందుబాటులో ఉంటూ పనులు చేయిస్తున్నాం సాబేర్ కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సిపిఎం అభ్యర్థి ఎండి జహంగీర్ నామినేషన్ కు తరలిన పార్టీ శ్రేణులు

ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 19 (ప్రజాజ్యోతి): భువనగిరి పార్లమెంట్ కు పోటీ చేస్తున్న సిపిఎం పార్టీ అభ్యర్థి





ఎండి జహంగీర్ నామినేషన్ సందర్భంగా భువనగిరి పట్టణంలో జరిగే భారీ ప్రదర్శన బహిరంగ సభకు తుర్కయంజాల్ మున్సిపాలిటీ సిపిఎం పార్టీ నాయకులు రాగన్నగూడ లోని సిపిఎం పార్టీ కార్యాలయం నుండి వాహనాల్లో బయలుదేరి వెళ్ళారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, తుర్కయంజాల్ మున్సిపల్ పార్టీ కన్వీనర్ డి కిషన్ మాట్లాడుతూ ప్రజా ఉద్యమాల రథసారధి, కార్మిక, కర్షక వారది, పేదల పెన్నిధి సిపిఎం పార్టీ అభ్యర్థి ఎండి జహంగీర్ ను ప్రజలు ఆదరించి అభిమానించి అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఇతర పార్టీల నాయకులు వారి వారి రాజకీయ, వ్యాపార స్వ ప్రయోజనాల కోసం రోజుకో జెండా మారుస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని వారేనాడు ప్రజా సమస్యలు పట్టించుకున్న దాఖలాలు లేవని అన్నారు. ధన ప్రభావంతో మత విద్వేషాలతో ప్రజల్ని మభ్యపెట్టి రెచ్చగొట్టి ఎన్నికల్లో గెలవాలని చూసే పార్టీలకు ప్రజలు బుద్ధి చెప్పాలని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పేద ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తున్న సిపిఎం పార్టీని ప్రజలు ఆదరించాలని అన్నారు.

కార్యక్రమంలో కెవిపిఎస్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎం జె ప్రకాష్ కారత్, సిపిఎం పార్టీ తుర్కయంజాల్ మున్సిపల్ నాయకులు ఏం సత్యనారాయణ, ఐ భాస్కర్, కొండిగరి శంకర్, ఐ కృష్ణ, కే వెంకటకృష్ణ, జె ఆశీర్వాదం, కె అరుణ్ కుమార్, బి మాల్యాద్రి, యం.యాదయ్య, పి.శ్రీను, సాయి, పల్లె కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# గరుడ ప్రసాద వితరణకు పోటెత్తిన భక్తులు.. భారీగా ట్రాఫిక్ జామ్

సోషల్ మీడియాలో విస్తృత ప్రచారంతో పెరిగిన భక్తులు

వీసా దేవుడిగా పిలువబడే కలియుగదైవం చిలుకూరు బాలాజీ

మొయినాబాద్, ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి): వీసా దేవుడుగా పిలువబడే, కలియుగదైవం చిలుకూరు బాలాజీ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం నాడు గరుత్మంతుడికి నైవేద్యం సమర్పించే కార్యక్రమం



ఘనంగా నిర్వహించారు. ఈ గరుడ ప్రసాదాన్ని సంతానం కలగని మహిళలు ప్రసాదంగా తింటే పిల్లలు పుడతారని ప్రతీక. చిలుకూరు బాలాజీ ఆలయ అర్చకులు రంగరాజన్ సోషల్ మీడియా ద్వారా తెలుపడంతో గరుడ ప్రసాదం కోసం అనూహ్యంగా భక్తులు అధిక సంఖ్యలో వచ్చారు. ఈ ప్రసాదం పంపిణీ చేస్తుండగా శుక్రవారం వేకువజాము నుంచే భక్తులు భారీగా తరలివచ్చారు. క్యూ లైన్లలో భక్తులు బారులు తీరగా, కిలోమీటర్ల పొడువున ట్రాఫిక్ జామ్ అయ్యింది. భక్తులు బైక్‌లు కార్లు పార్క్ చేసి కిలో మీటర్ల మేర కాలినడకన ఆలయానికి చేరుకున్నారు. ఉదయం 7 నుంచి సాయంత్రం 5గంటల వరకు ఆలయ ప్రాంగణంలో ప్రసాదం పంపిణీ చేశారు. మహిళలకు మాత్రమే ప్రసాదం పంపిణీ చేశారు. ఈ నేపథ్యంలో చిలుకూరు బాలాజీ ఆలయం వద్ద గరుడ ప్రసాద వితరణ కార్యక్రమంలో తొక్కిసలాట చోటుచేసుకుంది. ఊహించని విధంగా భక్తులు తరలిరావడంతో వారిని అదుపుచేయలేక పోలీసులు చేతులెత్తేశారు. ఈ ఘటనలో పలువురు భక్తులకు గాయాలయ్యాయి. మరోవైపు, వాహనాలు రాకతో చిలుకూరు వైపు వెళ్లే మార్గంలో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. ఏకంగా 12కిలోమీటర్ల మేర



వాహనాలు నిలిచిపోయాయి. మాసబ్‌ట్యాంక్ నుంచి మెహదీపట్నం, నానల్ నగర్, లంగర్‌హౌస్, సన్‌సిటీ, అప్పా జంక్షన్ మీదుగా చిలుకూరు బాలాజీ ఆలయం వరకు ట్రాఫిక్ స్తంభించిపోయింది. గచ్చిబౌలిలోని ఔటర్ రింగ్ సర్వీస్ రోడ్డు కూడా వాహనాలతో నిండిపోయింది. దాదాపు నాలుగైదు గంటలు పోలీసులు శ్రమించి ట్రాఫిక్ కంట్రోల్ చేయడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

### భక్తుల దాహార్తిని తీర్చిన హిమయత్ నగర్ స్నేహితులు

కాగా చిలుకూరు బాలాజీ ఆలయానికి వచ్చిన భక్తులకి హిమయత్ నగర్ చెందిన స్నేహితులు కుల మతాలకు అతీతంగా దాహం తీర్చారు. ఈ కార్యక్రమంలో కట్టమీద ప్రకాష్ ,మాల ఎల్లేష్, కంజర్ల రాజు, పూదూరు రాజు, కుశంగళ్ళ నవీన్, షేక్ సమీర్, గునుగుర్తి ప్రశాంత్, కట్టమీద అన్వేష్, కంచర్ల రోషన్, కంచర్ల అనుక్ ఉన్నారు. రోడ్డు పక్కన చిన్న వ్యాపారులు హోటల్ యజమానులు వ్యాపారం మంచిగా జరిగిందని ఆనందం వ్యక్తం చేశారు.

# రంజిత్ రెడ్డిని గెలిపించండి..

డిసిసి ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకటరెడ్డి

చేవెళ్ల గ్రామంలో కాంగ్రెస్ నాయకుల ప్రచారం

**చేవెళ్ల ఏప్రిల్ 19(ప్రజా జ్యోతి):** చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో



గెలిపించాలని డిసిసి ఉపాధ్యక్షుడు బండారి ఆగి రెడ్డి పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి అన్నారు.

శుక్రవారం చేవెళ్ల గ్రామంలో కాంగ్రెస్ నాయకులు గడపగడపకు కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గడ్డం రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. నిత్యం చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి రంజిత్ రెడ్డికి ఓటు వేయాలన్నారు. గత పార్లమెంట్ ఎన్నికలు ప్రజలకు ఇచ్చిన హామీలను బిజెపి పార్టీ మర్చిపోయిందన్నారు. నిరుద్యోగ యువతకు రెండు కోట్ల ఉద్యోగాలు, ఒక్కొక్కరికి 15 లక్షల రూపాయలు జమ చేస్తానని ప్రజలను మోసం చేశారన్నారు. బిజెపి పార్టీ అంటేనే మతతత్వ పార్టీ అని అన్నారు. బిజెపి అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి ఎంపీగా ఉన్నప్పుడు చేవెళ్ల ప్రాంతాని ఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు. టిఆర్ఎస్ పార్టీ నాయకులకు ప్రజలను ఓట్లు అడిగే నైతిక హక్కు లేదన్నారు. చెవుల పార్లమెంటులో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలన్నారు. కార్యకర్తలు ఎంత కష్టపడి పనిచేసి రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించడంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిసిసి సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి పెంటయ్య గౌడ్, డిసిసి ఉపాధ్యక్షుడు పడాల రాములు, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, చేవెళ్ల మాజీ ఉప సర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, మిర్జా గూడ మాజీ సర్పంచ్ భీమయ్య, మల్గారి మల్లారెడ్డి, యాదగిరి,అశోక్, బండారి శ్రీనివాస్ రెడ్డి, జనార్దన్, శ్రీను, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణ పల్లిలో ఘనంగా అమ్మవార్ల పతిష్ట

-సుందర బట్టాచారి ఆద్వర్యంలో పూజలు

**అందోల్, ఎప్రిల్19 (ప్రజాజ్యోతి):** అందోల్ మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఎర్ర పోచమ్మ మరియు నల్లపోచమ్మ దేవాలయాల్లో అమ్మవార్ల విగ్రహాల ప్రతిష్ట శుక్రవారం ఘనంగా జరిగింది. ప్రతిష్టలో బాగంగా ఉదయం గ్రామంలో విగ్రహాల ఊరేగింపు నిర్వహించారు. యజ్ఞయాగాది క్రతువులు నిర్వహించారు. విగ్రహాలకు విషేశపూజలు జరిపించిన అనంతరం ఎర్రపోచమ్మ, నల్లపోచమ్మ విగ్రహాలను ఆయా మందిరాల్లో పండితులు వల్లించే వేదమంత్రాల నడుమ ప్రతిష్టాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. అనంతరం వేడుక వీక్షించడానికి విశేషంగా తరలివచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు పంచిపెట్టారు. ఆలయ ఆవరణలో



అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరిపించారు. ప్రతిష్టాపన కార్యక్రమంలో ఊరి పెద్దలు, కుల పెద్దలు భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. నూతనంగా ప్రతిష్టించిన అమ్మవార్లకు ఊరి ప్రజలు ఆదివారం బోనాల సమర్పణ ఉంటుందని ఆలయ నిర్వాహకులు అన్నారు.



## వర్గీకరణ చేస్తామన్నా బిజెపికే తమ సంపూర్ణ మద్దతు

- ఎమ్మెల్సీ నియోజకవర్గ ఇన్చార్జ్ కాళ్ల పాండు
- ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం
- మండల ప్రచార నూతన కమిటీ ఎన్నిక

యాచారం, ఏప్రిల్ 19 (ప్రజాజ్యోతి)

మాదిగలను విస్మరించిన కాంగ్రెస్ ను పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించి తీరుతామని ఎమ్మెల్సీ నియోజకవర్గ ఇన్చార్జ్ కాళ్ల పాండు, ఎమ్మెల్సీ నియోజకవర్గ ఇన్చార్జ్ బోడ ముత్యాలు భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల కన్వీనర్ బోడ ముత్యాలు అన్నారు. యాచారంలో శుక్రవారం యాచారంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాండు ఇతరులు మాట్లాడుతూ.. పార్లమెంట్ స్థానాల్లో మాదిగలకు ఒక్కసీటు కేటాయించక పోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని వర్గీకరణ చేస్తామన్నా బిజెపికి తమ సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్నామని అన్నారు.

సమావేశం అనంతరం మండల ప్రచార నూతన కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ కన్వీనర్ గా సిద్దాపురం శ్రీకాంత్ కో కన్వీనర్ లు మస్కు మహేశ్, మహమ్మద్ సలీం కమిటీ సభ్యులుగా కందికంటి అజయ్ జైతారం వినోద్ కందికంటి ఆనంద్, జంగయ్య ఇతరులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఎన్నికల ప్రచార కమిటీ కో కన్వీనర్ పంది సతీష్ మాదిగ, వీహెచ్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, పార్లమెంట్ ఎన్నికల ప్రచార కమిటీ సభ్యులు కాల్ల జంగయ్య, మూలి మహేష్, కందుకూరి కొండల్ ఇతరులు ఉన్నారు.

## అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా...

**మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి**

**కూకట్ పల్లి, ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి) :**

కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చింది అంటే తూచా తప్పకుండా పాటిస్తుందని అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తానని మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి



అన్నారు. కూకట్ పల్లి నియోజక వర్గం లోని కూకట్ పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యాచరణ సమావేశాన్ని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు సారద్యంలో, కూకట్ పల్లి డివిజన్ అధ్యక్షులు మేకల రమేష్ ఆధ్వర్యంలో కూకట్ పల్లి లోని ఎన్ సి ఎస్ గార్డెన్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మల్కాజిగిరి పార్లమెంట్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి, కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్, నియోజక వర్గ పరిశీలకులు వినయ్ రెడ్డి, సత్యం శ్రీ రంగం, నాగిరెడ్డి, తూము వేణు, తూము సంతోష్, సంజీవ్ రావు, నాగరాజు, గోవింద్ గౌడ్, సునీల్ యాదవ్, పద్మారెడ్డి, కృష్ణవేణి, జ్యోతి హాజరయ్యారు. ఈ సందర్భంగా పట్నం సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపుకు ప్రతి ఒక్క కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీలో పని చేసే ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తుందని అన్నారు. బిజెపి చెప్పే కల్లబొల్లి మాటలు ప్రజలు నమ్మొద్దని పేదల పక్షాల నిలిచే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.

## సర్వేలన్నీ బిఆర్ఎస్‌కే అనుకూలం: జగదీశ్ రెడ్డి

భువనగిరి,ఏప్రిల్19:ఏ సర్వే చూసినా ప్రజల్లో బీఆర్ఎస్ పార్టీకి అనూహ్యంగా మద్దతు పెరిగిందని, పది సీట్లు బీఆర్ఎస్ గెలుస్తుందని ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అన్నారు. భువనగిరి పార్లమెంట్ నియోజవర్గ ఎన్నికల ప్రచారంలో భాగంగా తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ నేతృత్వంలో అర్వపల్లి యోగానంద లక్ష్మి నర్సింహస్వామి ఆలయంలో బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్ ప్రత్యేక పూజలు చేసి రోడ్ షో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జగదీష్ రెడ్డి మాట్లాడుతూ..పార్లమెంట్ ఎన్నికల తర్వాత కాంగ్రెస్‌లో తన్నులాటాలు ఎక్కువై వాళ్లకు వల్లే వెన్నుపోటు పొడుచుకుంటారని తెలిపారు. బీఆర్ఎస్‌ను లేకుండా చేయడం ఎవరితరం కాదని, చంద్రబాబు లాంటి రాక్షసులను తన్ని తరిమేసిన చరిత్ర బీఆర్ఎస్ పార్టీకి ఉందన్నారు. పాలన చేయమంటే తప్పించుకొని తిరుగుతున్న దద్దమ్మ రేవంత్ అని విమర్శించారు. రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లినా కరువు తాండవం చేస్తున్నదని, నీళ్లు ఇవ్వమంటే కాంగ్రెస్ నాయకులు తప్పించుకు తిరిగుతున్నారని విమర్శించారు. మాస్ లీడర్, బలహీన వర్గాల నాయకుడు క్యామ మల్లేష్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.

# శంకర్ పల్లిలో కాంగ్రెస్ నూతన పార్టీ కార్యాలయం ప్రారంభం

### పార్టీ కార్యాలయం ప్రారంభించిన రంజిత్ రెడ్డి సతీమణి సీత,చేవెళ్ల ఇంచార్జ్ భీమ్ భరత్.

శంకర్ పల్లి 19 ఏప్రిల్ (ప్రజా జ్యోతి):

శంకర్పల్లి మండల,మున్సిపాలిటీ లో నూతన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ భీమ్ భరత్, రంజిత్ రెడ్డి సతీమణి సీత, రంగారెడ్డి మహిళా



కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు జ్యోతి బీమ్ భరత్ స్థానిక నాయకులతో కలిసి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో మాదిరిగానే దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ విజయ కేతనం ఎగరేస్తుందన్నారు. చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి పార్లమెంట్ కు పంపాల్సిన బాధ్యతను ప్రతి కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డు సభ్యులు సత్యనారాయణ రెడ్డి , రాష్ట్ర నాయకులు ఉదయ్ మోహన్ రెడ్డి , మండల అధ్యక్షులు జనార్దన్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు ప్రకాష్ గుప్తా, మండల జనరల్ సెక్రెటరీ రవీందర్ రెడ్డి, మైనార్టీ నాయకులు ఏజస్ భాయ్, మండల మైనార్టీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహబూబ్ హుస్సేన్ మైసయ్య, మున్సిపల్ ప్రదాన కార్యదర్శి యాదయ్య గౌడ్, మండల అందురి పెంటయ్య, కొండ పెంటయ్య, ఐ ఎన్ టి యు సి జాతీయ ప్రధాన కార్యదర్శి శేరి అనంతరెడ్డి, సీనియర్ నాయకులు బలవంత్ రెడ్డి, మున్సిపల్ కార్యనిర్వాక అధ్యక్షులు ప్రశాంత్



కుమార్, మాజీ సర్పంచ్ రాములు, కాశీనాథ్ గౌడ్, కౌన్సిలర్స్ వైస్ చైర్మన్ వెంకటరెడ్డి, కౌన్సిలర్స్ టాపిక్, శ్రీనాథ్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు శంకర్, రైతు సంఘం అధ్యక్షులు యాదిరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బుల్కాపూర్ మోహన్ రెడ్డి, పెద్దోళ్ల ప్రశాంత్ రెడ్డి, శరత్ రెడ్డి, ఇంద్రారెడ్డి, శివారెడ్డి, దయాకర్ రెడ్డి, సుభాన్ రెడ్డి, కిష్టయ్య, జంగయ్య యాదవ్, బద్దం కృష్ణారెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు నాగమణి, మున్సిపల్ మహిళా అధ్యక్షురాలు అమృత, సుధాకర్ రెడ్డి, సర్తజ్, తలారి చంద్రశేఖర్, శ్రీకాంత్ ముదిరాజ్, రజినీకాంత్ గౌడ్, మల్లికార్జున్,సత్యం యాదవ్, వెంకటేష్ ముదిరాజ్ రంగారెడ్డి,శ్రీనివాస్ యాదవ్, రాఘవేందర్, ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు సంజయ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి మల్కాజ్ గిరి లో తన విజయం తథ్యం...

### ఎన్నికల తర్వాత ఎమ్మెల్యే చేసిన చెరువుల కబ్జాలను, అవినీతి, అక్రమాలను బయటకు తీస్తాం...

### సీనియర్ కాంగ్రెస్ నాయకులు సత్యం శ్రీరంగం...

**కూకట్ పల్లి, ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి) :**

మల్కాజ్ గిరి పార్లమెంట్ స్థానంలో తన గెలుపు తధ్యమని మల్కాజ్ గిరి పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం కూకట్ పల్లి నియోజకవర్గంలోని కె.పి.హెచ్.బి. కాలనీలో ఎన్నికల ప్రచారానికి శుక్రవారం ఆమె శ్రీకారం చుట్టారు. ముందుగా వరసిద్ధి వినాయక ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఎమ్ఐ జి ఫ్లాట్స్ లో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని సునీత మహేందర్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం హౌసింగ్ బోర్డ్ ఫంక్షన్ హాల్ లో జరిగిన బహిరంగ సభలో ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పని చసిన కార్యకర్తలకు గుర్తింపు ఉంటుంది అన్నారు. భవిష్యత్తులో ఇందిరమ్మ కమిటీల ద్వారా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు న్యాయం జరుగుతుందన్నారు. తనను నాన్ లోకల్ అంటున్నారని అసలు సిసలైన లోకల్ అభ్యర్థిని తానేనని ఈ సందర్భంగా స్పష్టం



చేశారు.

## దేశంలో అతిపెద్ద పార్లమెంట్ మల్కాజిగిరి బరిలో లాస్య ఇన్ఫోటెక్ అధినేత ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్

**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 19(ప్రజా జ్యోతి )**

హేమహేమిలు పోటీచేస్తున్న మల్కాజిగిరి పార్లమెంట్ కు నామినేషన్ వేసిన విద్యావేత్త ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్ దేశంలో అతిపెద్ద పార్లమెంట్ నియోజకవర్గమైన మల్కాజిగిరి స్థానానికి ప్రధానాపార్టీల నుండి హేమహేమిలు ఎన్నికలలో పోటీ చేస్తున్నప్పటికీ, ఒక సామాన్యుడు ప్రజలకోసం ప్రజాసేవకోసం పరితపిస్తున్న ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్ తన మొదటి నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారి మరియు మేడ్చల్ మల్కాజ్గిరి కలెక్టర్ గౌతమ్ పోట్రు ఐఏఎస్ అందజేసారు. ఈ సందర్భంగా ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్ మీడియాతో



మాట్లాడుతూ చెదలు పట్టిన రాజకీయాలను మార్చడానికి కొత్త నాయకులు విలువలతో కూడిన రాజకీయాలను చేయడానికి ముందుకురావాలని యువతకు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల సంఘం ఈ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి మరియు ఓటర్లను ప్రలోభపెట్టడానికి డబ్బు, మద్యం మరియు ఇతర బహుమతులను నివారించాలనీ కోరారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, తెలంగాణ రాష్ట్రం, భారతదేశం అభివృద్ధి చెందాలంటే అవినీతి నాయకులను మరియు భూకబ్జాదారులను ఓడించి వారికి గుణపాఠం చెప్పాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్ ప్రధాన ప్రణాళిక సామాజిక న్యాయం సాధించటం, నాణ్యమైన ఉన్నత విద్యావకాశాలు కల్పించడం, ప్రభుత్వ పాఠశాలలు మరియు కాలేజీలు ఏర్పాటు చేయడం, యువతకు ప్రభుత్వ మరియు ప్రైవేట్ ఉద్యోగావకాశాలు కల్పించడం, ప్రభుత్వ ఆసుపత్రులను ఏర్పాటుచేయడం, మరీ ముఖ్యంగా అభివృద్ధికి నోచుకోని ఉత్తర హైదరాబాద్ అభివృద్ధి చేయడం, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో ఐటీ పార్క్ ఏర్పాటు చేయటం, ప్రయాణికుల సౌకర్యంకోసం మేడ్చల్,షమీర్పేట్, గండిమైసమ్మ ప్రాంతాలకు మెట్రో రైల్ విస్తరణ, ఎంఎంటీఎస్ విస్తరణ, కొత్త స్టేషన్ల ఏర్పాటు, యువ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడం, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో కొత్త పరిశ్రమలను ప్రోత్సహించడం, సైబర్ క్రైమ్ పై ప్రజలకు అవగాహన మరియు సైబర్ క్రైమ్ ను అరికట్టటం, మహిళా సాధికారత సాధించడం, రైతుల సమస్యలు పరిష్కరించడం, కర్షకులు కార్మికులకు సమగ్ర అభివృద్ధి చేయడం, మీడియా మరియు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడం అని పత్రిక విలేకరులకు తెలియజేశారు. ప్రజలు కోసం భవిష్యత్తు తరాలకోసం ధైర్యంతో ముందుకు వచ్చానని, మల్కాజిగిరి ప్రజలు వారి అమూల్యమైన ఓటు వేసి తనకు అవకాశం ఇస్తే తన మిగిలిన జీవితాన్ని ప్రజాసేవ చేయటానికి ఉపయోగిస్తానని ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## నమ్మించి గొంతుకోయడం మీకే అలవాటు

### కేటీఆర్ ట్వీట్‌కు ఘాటుగా సమాధానం ఇచ్చిన వెంకట్

హైదరాబాద్,ఏప్రిల్19: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ట్వీట్ కు కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ కౌంటర్ ఇచ్చారు. తెలంగాణ ఏర్పడ్డాక మొట్టమొదటి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి, కేసీఆర్, కేటీఆర్ తెలంగాణ సమాజానికి ఒరగబెట్టింది ఏంటని ప్రశ్నించారు. ఇప్పుడు ఇంట్లో కుర్చీబెట్టాక తెలంగాణ యువత గుర్తుకు వచ్చిందా? గత పదేళ్లుగా గుర్తుకు రాలేదా? అని నిలదీశారు. అధికారంలో ఉన్నప్పుడు ఒక్కసారి అయినా వాళ్లని కలిసిన పాపాన పోలేదని.. ఇప్పుడు కేటీఆర్ ఎగిరి గంతేస్తున్నారని దుయ్యబట్టారు. బీఆర్ఎస్ మేనిఫెస్టోలో విద్యార్థులు, యువతకు సంబంధించిన అంశం ఒక్కటి అయినా ఉందా?.. ఇంటికో ఉద్యోగం అనే నినాదంతో 2014లో అధికారంలోకి వచ్చారని, గత పదేళ్ళలో ఊరికో ఉద్యోగం కూడా ఇవ్వలేకపోయారని.. కానీ మీ ఇంటి నిండా ఉద్యోగాలే అని బల్మూర్ వెంకట్‌అన్నారు. బీఆర్ఎస్ ఇచ్చిన ప్రతీ నోటిఫికేషన్‌లో చిక్కు ముడులేనని, తాను వేసినవి తప్పుడు కేసులు అయితే, న్యాయస్థానం ఎందుకు ఆ నోటిఫికేషన్‌లను రద్దు చేస్తుందని ప్రశ్నించారు. ఇప్పుడు కేటీఆర్ ఎవ్వరినీ తప్పు పడుతున్నారు? తననా లేక న్యాయస్థానాన్నా?.. ఎమ్మెల్యే పదవిలో ఉండి ఏం మాట్లాడుతున్నారో తెలుసుకోవాలన్నారు. పేపర్ లీకేజీకీ కేటీఆర్ ఏమంటారు? వాటికి కూడా తానే కారణం అంటారా? లీకుల గురించి నోరు మెదిపితే ఎక్కడ మీ బాగోతం బయట పడుతుందోనని తెలివిగా లీకేజీ ప్రస్తావన తీయట్లేదని బల్మూర్ వెంకట్ విమర్శించారు. కాంగ్రెస్ నిరుద్యోగులకు ఇచ్చిన ప్రతీ హామికి కట్టుబడి ఉన్నామని, ఇదీ ప్రజా ప్రభుత్వమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఇతర మంత్రులు ఇప్పటికీ ఎప్పటికీ యువతకు అందుబాటులోనే ఉన్నారని.. ఉంటారని స్పష్టం చేశారు. మునుపటి లాగా ప్రగతి భవన్‌లో కంచెలు వేసే రోజులు పోయాయన్నారు. కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకోవాలని, తెలంగాణ ఉసురు పోసుకుంది మీ కుటుంబమేనని ఆరోపించారు. వచ్చే ఎన్నికల వరకూ బీఆర్ఎస్ పార్టీ ఉంటదా? అనే సందేహం అందరికీ కలుగుతోందని.. తానెప్పుడూ.. ఎప్పుడి లాగానే నిరుద్యోగులను కలుస్తూ.. ఫోన్లో మాట్లాడుతున్నానని వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నానని బల్మూర్ వెంకట్ అన్నారు. మీలా నమ్మించి గొంతు కోసే రకం కాదన్నారు. అసలు కేసీఆర్, కేటీఆర్‌కు తెలంగాణ యువత గురించి మాట్లాడే హక్కు లేదన్నారు. తెలంగాణ యువత సమస్యల పరిష్కారం కోసం ప్రజా ప్రభుత్వం నిబద్ధతతో ఉందని, తెలంగాణ యువత భవిష్యత్తుకు తమ ప్రభుత్వం గ్యారంటీ అని బల్మూర్ వెంకట్ స్పష్టం చేశారు.

## సిఎం రేవంత్ గ్యారెంటీలకే గ్యారెంటీ

**పేదల కష్టాలు తీర్చే పార్టీ కాంగ్రెస్ మాత్రమే**
**మోడీ రాజ్యాంగాన్ని మార్చే కుట్రలో ఉన్నారు**
**మానుకోట సభలో మంత్రి సీతక్క వెల్లడి**

మహబూబాబాద్,ఏప్రిల్19: సీఎం రేవంత్ గ్యారంటీలకే గ్యారంటీ అని మంత్రి సీతక్క తెలిపారు. పేదల కష్టాలు తీర్చే పార్టీ కాంగ్రెస్ అని చెప్పారు. మోదీ ప్రభుత్వంలో భారత రాజ్యాంగాన్ని మార్చే కుట్ర జరుగుతోందని అన్నారు. దీనిని అడ్డుకోవాల్సిన బాధ్యత మనందరిదని అన్నారు. మహబూబాబాద్ జిల్లాలో జరిగిన కాంగ్రెస్ 'జన జాతర' భారీ బహిరంగ సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు హాజరయ్యారు. రేవంత్ వేదికపైకి వచ్చే క్రమంలో పెద్ద పెట్టున నినాదాలతో సభ మార్మోగింది. సీతక్క ప్రసంగానికి రాగానే ఈలలు, కేకలతో సభ హోరెత్తింది. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ...ఈ ఎన్నికలు రెండు సిద్ధాంతాల మధ్య జరుగుతున్నాయని చెప్పారు. గాడ్సే–గాంధీ సిద్ధాంతాల మధ్య జరుగుతున్న ఎన్నికల్లో నేటి గాంధీ రాహుల్ గాంధీకే ఓటు వేయాలని పిలుపునిచ్చారు. దేవుడికి భక్తుడికి అనుసంధానంగా ఉండే అగర్ బత్తిపైనా మోదీ పన్నులు వేశారని మండిపడ్డారు.గాంధీ కుటుంబానికి లోక్‌సభ ఎన్నికల్లో ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు.బలరాంనాయక్ గెలిస్తే కేంద్రమంత్రి కావడం ఖాయమని మంత్రి సీతక్క జోస్యం చెప్పారు. 100 రోజుల్లోనే తెలంగాణ పాలనను ఇతర రాష్ట్రాల ప్రజలు కోరుకుంటున్నారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. సీఎం పదవి కోసం బీఆర్ఎస్, బీజేపీ గోతికాడ నక్కలా కాచుకొని ఉన్నాయని.. ఆ గోతిలో వారే పడిపోవడం ఖాయమని అన్నారు. కాంగ్రెస్ పార్లమెంట్ ఎన్నికల్లో విజయం సాధించి రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయమని జోస్యం చెప్పారు. వరంగల్ మిరపకాయ అంటే ఎంటో రేవంత్ రెడ్డికి తెలుసునని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సమయం వచ్చినప్పుడు అది ఎక్కడ పెట్టాలో రేవంత్ రెడ్డికి తెలుసునని కేసీఆర్‌ని హెచ్చరించారు. కేసీఆర్ జాగ్రత్తా... రేవంత్‌ను లిల్లిపుట్‌తో పోలుస్తావా అని వార్నిగ్ ఇచ్చారు.

## ప్రజా సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుంది...

### మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి...

### రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి..

### కూకట్ పల్లి నియోజకవర్గం ఇన్చార్జి బండి రమేష్

**కూకట్ పల్లి, ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి) :** ప్రజా సమస్యల పరిష్కరిస్తూ సంక్షేమంలో అభివృద్ధి పరుస్తూ పేద ప్రజలకు సేవ చేయడంలో కాంగ్రెస్ పార్టీ మాత్రమే ముందుంటుందని పార్లమెంటు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. అనంతరం నియోజకవర్గ కోఆర్డినేటర్ కోటంరెడ్డి వినయ్ రెడ్డి అధ్యక్షతన అల్లాపూర్ డివిజన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో బండి రమేష్ మాట్లాడుతూ కార్యకర్తలు అందరూ సమన్వయంతో పని చేస్తూ పార్టీ విజయానికి కృషి చేయాలని సూచించారు. పార్టీ కోసం పనిచేస్తున్న ప్రతి ఒక్కరిని గుర్తిస్తామన్నారు.



పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం కూకట్ పల్లి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ బండి రమేష్, పార్టీ కార్యకర్తలతో కలిసి ఆమె కూకట్ పల్లి నియోజకవర్గంలో ప్రచారాన్ని ఉధృతం చేశారు. ముందుగా కెపిహెచ్బి కాలనీ రమ్య గ్రౌండ్ వద్ద వినాయక టెంపుల్ లో పూజలు నిర్వహించి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం అక్కడి నుండి పాదయాత్ర చేస్తూ కాలనీ ఫంక్షన్ హాల్ వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల అనంతరం కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన అన్ని పథకాలు అమలు చేస్తామన్నారు. నాకోసం మీరు ఒక నెల కష్టపడితే మీకోసం నేను ఐదు సంవత్సరాలు పని చేయడానికి సిద్ధంగా ఉన్నా అన్నారు. కార్యకర్తల కృషిని పార్టీ ఎప్పటికీ గుర్తుపెట్టుకుంటుందన్నారు. త్వరలో ఇందిరమ్మ కమిటీలు వేసి వారికి గౌరవ వేతనం ఇవ్వడం జరుగుతుందన్నారు. టిఆర్ఎస్ హయాంలో అన్ని సంక్షేమ పథకాలు ధనవంతులకే చెందాయని, పేదలు నష్టపోయారన్నారు. ఎంపీ సీట్లు గెలుచుకోవడం ద్వారా తెలంగాణలో గల్లీ నుంచి ఢిల్లీ దాకా కాంగ్రెస్ పార్టీ హవా కొనసాగుతుందన్నారు. తద్వారా అభివృద్ధి కార్యక్రమాలు చేయించుకోవడానికి మార్గం సుగమమవుతుందన్నారు. కూకట్ పల్లిలో 100 పడకల ఆసుపత్రి కాలేజీ, ప్రభుత్వ పాఠశాలలో సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు. సర్వే రిపోర్ట్ లు అన్నీ కాంగ్రెస్ కు అనుకూలంగా ఉన్నాయని, లక్ష మెజార్టీతో ఎంపీ సీటు గెలుస్తామని రమేష్ పేర్కొన్నారు. కార్యకర్తలు ఏమరుపాటుగా ఉండకూడదు అన్నారు. నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో కార్యకర్తల సమావేశం పెద్ద ఎత్తున నిర్వహించారు. సమావేశాల్లో టీపీసీసీ కార్యదర్శి సత్యం శ్రీరంగం, బి బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు, నియోజకవర్గ%శీ% మాజీ అధ్యక్షుడు సతీష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు, కార్యదర్శులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మూసాపేట్ లో పార్లమెంటు ఎన్నికల కార్యాలయాన్ని బండి రమేష్ ప్రారంభించారు.

## తెలంగాణలో ఆడవాళ్లు లిక్కర్ దందా చేయరు

### కేసీఆర్ కుటుంబం జైలుకు వెళ్లడం ఖాయం

### మెదక్ బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్‌రావు

సిద్దిపేట,ఏప్రిల్ 19: తెలంగాణలో ఆడపిల్లలు లిక్కర్ దందా నడపరని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను ఉద్దేశించి మెదక్ బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు అన్నారు. మరికొద్ది రోజుల్లో కేసీఆర్ ఇంట్లో వాళ్ళు జైలుకు వెళ్లక తప్పదంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్‌పై మెదక్ బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు. 1985లో కేసీఆర్ మొదటిసారిగా సిద్దిపేట ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుంచి 39 ఏండ్లుగా సిద్దిపేటలో కుటుంబ పాలన సాగుతోందని విమర్శించారు. శుక్రవారం నంగునూర్ మండలం కోనాయిపల్లి వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆయన అనంతరం ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... కేసీఆర్ అంటే కాళేశ్వర రావు అంటారు కానీ నంగునూర్ లోని ఒక్క చెరువులో నీళ్ళు లేవని విమర్శించారు. ఎన్నికలు కవితను తీహార్ జైలు నుంచి బయటకు తెచ్చే ఎన్నికలు కావన్నారు. రఘునందన్‌రావు దుబ్బాకలో ఓడిపోవడం ఎంత నిజమో కామారెడ్డిలో కేసీఆర్‌ను బీజేపీ వాళ్లు ఓడించింది అంతే నిజమన్నారు. రూ.1600 కోట్లతో సిద్దిపేట నుంచి ఎలకతుర్తి వరకు కేంద్ర నిధులతో రోడ్ పనులు నడుస్తున్నాయన్నారు. ఇంకా ఐదేండ్లు ఉచిత రేషన్ బియ్యం అందిస్తామన్నారు. రేవంత్ రెడ్డి గెలిచి నాలుగు నెలలు అయినా రూ.4 వేల పింఛన్ ఇవ్వలేదన్నారు. రేవంత్ రెడ్డి లంకె బిందెలు ఉన్నాయని అధికారంలోకి వచ్చాడా?.. లేదా ఖాళీ బిందెలు ఉన్నాయని అధికారంలోకి వచ్చాడా? అని వ్యాఖ్యలు చేశారు. మోదీ రైతులకు సబ్సిడీతో ఎరువుల బస్తాలు అందించారన్నారు. హరీష్‌రావు గట్టు మీద నిల్చున్నారని.. కాంగ్రెస్‌లోకి పోతారా?.. అందులోనే ఉంటారా? అనేది తెల్వదంటూ కామెంట్స్ చేశారు. దేశం బాగుండాలి అంటే బీజేపీ గెలవాలన్నారు. రాష్ట్రంలో ఒక్క ముదిరాజ్ ఎమ్మెల్యే గెలిస్తే ఎందుకు మంత్రి పదవి ఇవ్వలేదన్నారు. రేవంత్



రెడ్డి డిసెంబర్ 9 న రెండు లక్షల రుణమాఫీ చేస్తానని నేటికీ రుణమాఫి చేయలేదని విమర్శించారు. దేశంలోని ఇస్లామిక్ తీవ్రవాదం పోవాలి అంటే.. హిందూ మత రక్షణ జరగాలి అంటే నరేంద్ర మోడీ గెలవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ కులం పేరుతో చేస్తున్న రాజకీయాలను తిప్పి కొట్టాలని రఘునందన్ రావు పిలుపునిచ్చారు.

## కరీంనగర్‌లో కాంగ్రెస్ అభ్యర్థి గెలవాలి

### ఎంపిలుగా బండి, వినోద్‌లు చేసిందేమీ లేదు

### కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో మంత్రి పొన్నం

కరీంనగర్,ఏప్రిల్ 19:కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల్లోకాంగ్రెస్ పార్టీ గెలుపుకు కార్యకర్తలందరూ కష్టపడి పని చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్ నియోజకవర్గ అభివృద్ధికి ఏమైనా చేశాడా?, ఏదైనా గ్రామంలో తిరిగాడా? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థికి వాళ్ళ పార్టీ నేతలకు కూడా చెయ్ కలుపరని వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం పోతారం (ఎస్)లోని శుభం గార్డెన్‌లో హుస్నాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. కొత్త రేషన్ కార్డులు రాబోతున్నాయని, వచ్చే ఆగష్టు 15లోపు రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ కాంగ్రెస్ ప్రభుత్వం



చేస్తుందని స్పష్టం చేశారు. వచ్చే వానాకాలం పంటకి 500 రూపాయల బోనస్ ఇస్తామన్నారు. తాను ఎంపీగా అయిదు సంవత్సరాలు ఏం చేశానో, బండి సంజయ్, వినోద్ కుమార్ ఎంపీలుగా ఏం చేశారో చర్చిద్దాం అని సవాల్ విసిరారు. కరీంనగర్ ఎంపీ అభ్యర్థి ఎంపిక పార్టీ అధిష్టానం చూసుకుంటుందని తెలిపారు. హుస్నాబాద్ నియోజకవర్గంలోని 304 బూతులలో పార్టీ అభ్యర్థికి మెజారిటీ వచ్చేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు.